


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 23-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 114 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భాజపావల్లే
# అభివృద్ధి జరగలేదు

- ఏపీని ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారు
- ప్రజాస్వామ్యంలో అనుమానాలకు తావులేదు
- 25న పసుపు-కుంకుమ సభలు
- కృషితో నాస్తి దుర్భిక్షం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి భాజపా వల్ల జరగలేదని, తమ స్వయంకృషితోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. నాలుగేళ్లలో ఏపీ అభివృద్ధి ఘనత తెదేపాదేనని స్పష్టం చేశారు. ఎలక్షన్ మిషన్ 2019పై పార్టీ నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పసుపు-కుంకుమ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమరావతి, విశాఖ, కడపలో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రివర్గం సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని.. వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కూటమికి నలుగురు ప్రధానులని అనడం భాజపాలో భయానికి నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కోల్‌కతా సభతో భాజపా నేతలు తరువాయి 2లో..



## కుస్తీ పండుగకు సర్వం సిద్ధం

హైదరాబాద్: తెలంగాణాలో కుస్తీ పండుగ ప్రారంభం కానుంది. ఈ నెల 23 నుంచి 26 వరకూ హైదరాబాద్ అత్తాపూర్‌లోని రాంబాగ్ దేవాలయ మైదానంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు జరగనున్నాయి. సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ కేసరి పేరుతో వరుసగా రెండో ఏడాది ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. తొలిసారిగా మహిళల కుస్తీ పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. పురుషులకు 50, 57, 61, 65, 70, 74, 84, 92, 93, 125 కేజీల విభాగాల్లో, మహిళలకు 50 కేజీల నుంచి 65 కేజీల విభాగంలో పోటీలు తరువాయి 2లో..



## రహదారులకు నిధులు మంజూరు




### ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడి

మైలవరం: మైలవరం నియోజకవర్గంలో పలు రహదారుల నిమిత్తం సుమారు రూ.62.89కోట్లు నిధులు మంజూరైనట్లు ఏపీ జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరా తెలిపారు. మంగళవారం మంత్రి ఉమా కార్యాలయం నుంచి నిధుల మంజూరు ప్రకటనను విడుదల చేసారు. వీటిలో బీటీ రహదారుల కోసం రూ.10.65కోట్లు, గ్రావెల్ రోడ్ల కోసం రూ.5.72కోట్లు, ఆర్ అండ్ బి రహదారుల కోసం రూ.30.25కోట్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.3.05కోట్లలో రెడ్డిగూడెం కోతుల వాగుపై బ్రిడ్జి కు రూ. 60 లక్షలు మంజూరు అయ్యాయి. సాయన్నపాలెం నుండి నూజివీడు లింక్ రోడ్డుకు రూ.3కోట్లు, రంగాపురం తరువాయి 2లో..

## ఉత్తరాంధ్రపై
# పవన్ ఫోకస్..

- మూడు రోజుల పర్యటన
- పార్టీ పరిస్థితిపై పవన్ సమీక్షలు చేస్తారు
- 25న వామపక్ష నేతలతో సమావేశం
- పొత్తు, సీట్ల సర్దుబాటుపై నేతలతో చర్చ



అమరావతిః ఏపీలో ఎన్నికల వేడి మొదలయ్యింది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల సమరానికి ఇప్పటి నుంచే కసరత్తులు ముమ్మరం చేస్తున్నాయి. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టాయి. ఈ రెండు మూడు నెలలు ప్రజల్లోనే ఉంటూ గెలుపే లక్ష్యంగా వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. 2014లో ఎన్నికల బరికి దూరంగా ఉన్న జనసేన ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది.

అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఆ దిశగా వ్యూహాలకు పదును పెట్టారు. జిల్లాల వారీగా ఇప్పటికే సమీక్షలు నిర్వహించారు. ఇక ప్రజా క్షేత్రంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. జనసేనాని ముందుగా ఉత్తరాంధ్ర జిల్లాలపై ఫోకస్ పెట్టారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు పర్యటకు సిద్ధమయ్యారు. బహిరంగ సభలతో పాటూ పార్టీ పరిస్థితిపై సమీక్ష చేయబోతున్నారు. బుధవారం విశాఖకు చేరుకోనున్న జనసేనాని.. పాడేరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

గిరిజనుల సమస్యలపై స్పదించనున్నారు. 24న మూడు జిల్లాల పార్టీ నేతలతో సమావేశమవుతారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పార్టీ పరిస్థితి, పార్టీ బలోపేతంపై నేతలతో చర్చిస్తారు.

25న విశాఖలో లెఫ్ట్ పార్టీల జాతీయ నేతలతో పవన్ కళ్యాణ్ భేటీకానున్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డితో భేటీ అవుతారట.

ఈ సమావేంలో ఎన్నికల్లో పొత్తులు, సీట్ల సర్దుబాట్లపై చర్చలు జరపనున్నారు. ఎన్నికల వ్యూహాలపై కూడా వామపక్ష నేతలతో పవన్ చర్చిస్తారు.

## కానిస్టేబుల్ రాతపరీక్ష ఫలితాలు విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి.

కానిస్టేబుల్ రాత పరీక్షకు 3,51,860 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 1,09,106 మంది అర్హత సాధించారు.

ఓఎంఆర్ షీట్స్‌ను పునర్‌మూల్యాకనం చేయించాలనుకునే అభ్యర్థులు రూ.1000 ఆన్‌లైన్‌లో చెల్లించాలని పోలీసు నియామక మండలి ఛైర్మన్ విశ్వజిత్ తెలిపారు.

పునర్‌మూల్యాంకనం కోసం పోలీస్ రిక్రూట్‌మెంట్ వెబ్‌సైట్‌లో రేపు ఉదయం 11 గంటల నుంచి ఈనెల 25వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్టు చెప్పారు.

## బాబు దోపిడీ చూడలేకే పార్టీ నుంచి బయటకు వచ్చా



వార్త 2వ పేజీలో..

## వారానికి ఆరు రోజులపాటు ఏజెన్సీలో విధులు నిర్వర్తించాలి

- ఏజెన్సీలో పని చేయడం అదృష్టం
- వారానికి ఒక రోజు ఏజెన్సీలో ఉంటే కుదరదు
- రానున్న 6 నెలల్లో ప్రతీ ఇంటికీ విద్యుత్
- ప్రతీ గిరిజన గ్రామానికీ రక్షిత మంచినీరు, విద్యుత్ సౌకర్యం
- జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్



విశాఖపట్నంః ఏజెన్సీలో అధికారుల అంకిత భావంతో గిరిజనులకు సేవలందించి గిరిజన ప్రాంతాన్ని శతశాతం అభివృద్ధి చేయాలని, జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్ స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతంలో సేవలందించడం అదృష్టంగా భావించాలన్నారు. మన్యంలో పని చేయడం గొప్ప అవకాశం, ఇష్టంతో పని చేయడం సులభంగా ఉంటుందన్నారు. నేను భద్రాచలం ఏజెన్సీలో పని చేశానన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రెండవ రోజున ఐటిడిఎ సందర్శించారు. మంగళవారం మధ్యాహ్నం ఐటిడిఎ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్, విద్య, పంచాయితీరాజ్, రహదారులు, భవనాలు, వైద్య, ఆరోగ్య శాఖ, ప్రత్యేక చిన్ననీటి పారుదల, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ టెలిఫోన్ సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ వారంలో ఆరు రోజులు మన్యంలో తప్పనిసరిగా విధులు నిర్వహించాలని తరువాయి 2లో..



# పోలీసు ఉద్యోగుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

## — జిల్లా ఎస్పీ జి.పాలరాజు —



విజయనగరం : జిల్లా పోలీసుశాఖలో పనిచేయుచూ జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం కలిగిన పోలీసు ఉద్యోగుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను జిల్లా ఎస్పీ జి. పాలరాజు తే. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో వచ్చిన లాభాలలో కొంత మొత్తాన్ని ఉద్యోగుల సంక్షేమానికి ఉపయోగించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా కోఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగుల పిల్లల్లో 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబర్చిన 28మంది విద్యార్థులలో 10/10 పాయింట్లు సాధించిన 14 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ॥ 4వేలు చొప్పున, 9.5 పాయింట్లు కన్నా ఎక్కువ వచ్చిన 14 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ॥ 3వేలు చొప్పన, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన 16మంది విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులకు 985 మార్కులు సాధించినందుకు గాను ఒక్కొక్కరికి రూ॥ 5వేలు చొప్పన, 14 మంది విద్యార్థులు 950 కన్నా ఎక్కువ మార్కులుసాధించినందుకు గాను ఒక్కొక్కరికి రూ॥ 4 వేలు చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్‌లను జిల్లా ఎస్పీ అందజేసారు. ఈ విధంగా మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందించి ప్రోత్సహించినందుకుగాను జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఐపిఎస్., కి పోలీసు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలావుండగా.. జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన జె.ఎల్.రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఎన్.శ్రీధర్, ఎఆర్ హెచ్‌సి కుటుంబ సభ్యులకు కో-ఆపరేటివ్ ఇన్సురెన్స్ ఫండ్ క్రింద ఒక్కొక్క కుటుంభానికి రూ॥ 30 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో బాధిత కుటుంభ సభ్యులకు ఎస్పీ జి.పాలరాజు ఐపిఎస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు, ఇతర పోలీసు అధికారులు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్‌సిఐ వై.వి.శేషు, ఆర్ఐ శ్రీహరిరావు, కోఆపరేటివ్ అధ్యక్షులు ఎం. నీలకంఠంనాయుడు, ఎస్. శ్రీనివాసరావు,జి.శ్రీనివాసరావు, పోలీసు ఉద్యోగులు, వారి పిల్లలు పాల్గొన్నారు.

# ఈ ఓటిపితో స్కామ్‌తో జాగ్రత్త?

ఆన్‌లైన్ బ్యాకింగ్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తాజాగా వెలుగుచూసిన నయా స్కామ్‌లో భాగంగా వన్ టైమ్ పాస్‌వర్డ్‌లను సైతం హ్యాకర్లు కొల్లగొట్టేస్తున్నారు. టు-ఫాక్టర్ అథంటికేషన్‌ను కలిగి ఉండే వన్ టైమ్ పాస్‌వర్డ్‌లను అంత సులువుగా హ్యాక్ చేయటం కుదరదు. అలాంటిది, వీటిని కూడా హ్యాకర్లు రాబట్టేస్తున్నారు. ముఖ్యంగా ఈ తరహా స్కామ్‌కు బెంగుళూరు వాసులు ఎక్కువగా బలైపోతున్నారు. ఈ ప్రమాదకర ఓటీపీ స్కామ్ గురించి పలు ఆసక్తికర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ వన్ టైమ్ పాస్‌వర్డ్‌లను హ్యాకర్లు చాలా స్మార్ట్‌గా దొంగిలించేస్తున్నారు. బాధితుల ఫోన్‌లలో మాల్వేర్‌లను ఇన్‌స్టాల్ చేయటం లేదా బ్యాంక్ ఉద్యోగులుగా పరిచయం చేసుకుని వారి వద్ద నుంచి ఓటీపీలను కొల్లగొట్టేస్తున్నారు. ఈ తతంగం మొత్తం ఎలా జరుగుతుందంటే? ముందుగా బాధితుడికి ఓ వ్యక్తి ఫోన్ చేసి, తాను బ్యాంక్ ఉద్యోగినని నమ్మబలికే ప్రయత్నం చేస్తాడు. ఆ తరువాత బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నామంటూ చెబుతారు. ఈ ప్రాసెస్‌లో భాగంగా డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ నెంబర్, సీవీవీ, ఎక్స్‌పైరీ తేదీలను అడుగుతారు. ఇవి తెలుసుకున్న తరువాత ఆయా కార్డులతో లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్‌కు ఓ ఎస్ఎంఎస్‌ను పంపుతున్నామని, ఆ ఎస్ఎంఎస్‌లో కన్ఫర్మేషన్ లింక్ ఒకటి ఉంటుందని, ఆ లింక్ పై క్లిక్ చేసినవెంటనే అప్ గ్రేడ్ ప్రాసెస్ పూర్తవుతుందని వారు చెబుతారు.

# నా కుమార్తెకు టిక్కెట్టు ఖాయం

## — జలీల్‌ఖాన్ —

విజయవాడ: ఎమ్మెల్యే జలీల్ ఖాన్ తన కుమార్తె షబానా ఖాతూరుతో సహా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. వచ్చే ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెదేపా అభ్యర్థిగా తన కుమార్తెకు టిక్కెట్ ఖరారు చేసినట్లు ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, పశ్చిమ నియోజకవర్గంలో తెదేపా జెండా రెపరెపలాడిస్తానని ఆయన తెలిపారు. తొలిసారి తన కుమార్తెకు టిక్కెట్ కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. వంగవీటి రాధా తెదేపాలో చేరనున్నారని, ఆయనకు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వనున్నారని పేర్కొన్నారు. తాము సమష్టిగా పని చేసి పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని జలీల్‌ఖాన్ తెలిపారు.

# నల్ల టోపీల కఠిన సవాల్‌కు కోహ్లీసేన సిద్ధం!

నేపియర్: ఆస్ట్రేలియాలో జైత్రయాత్ర సాగించిన కోహ్లీసేన రెట్టించిన ఉత్సాహంతో పక్కనే ఉన్న న్యూజిలాండ్‌లో అడుగుపెట్టింది. ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీసుల్లో తలపడనుంది. కంగారూ గడ్డపై చరిత్ర సృష్టించిన టీమిండియా కఠినమైన కివీస్‌పై ఇదే ఊపులో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. ప్రపంచకప్ ముందు అక్కడి కఠిన పరిస్థితుల్లో రాణించాలని కోరుకుంటోంది.

ఆసీస్‌పై వన్డే సిరీసులో అద్భుతంగా రాణించినా సరే టీమిండియా మిడిలార్డర్ కూర్పుపై ఇప్పటికీ సందేహాలే నెలకొన్నాయి. సరైన కూర్పు కోసం చేసే చివరి ప్రయత్నం ఇదే కావాలని విశ్లేషకులు భావిస్తున్నారు. కంగారూ గడ్డపై వరుసగా మూడు అర్ధశతకాలు సాధించిన మాజీ సారథి ధోనీ పట్ల డ్రెస్సింగ్‌రూమ్‌లో ఆనందం నెలకొంది. కాగా కివీస్‌లో మైదానాలు చిన్నవి. ప్రత్యర్థి జట్టులో ట్రెంట్ బౌల్ట్, లాకీ ఫెర్గూసన్, టిమ్ సౌథీ పేస్ త్రయంతో కోహ్లీసేనకు ఇబ్బంది ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. సొంతగడ్డపై న్యూజిలాండ్ ఎప్పటికీ కఠినమైన జట్టే. అక్కడ భారత్ 35 వన్డేల్లో తలపడి గెలిచింది కేవలం 10 మాత్రమే. 2014 పర్యటనలో ఐదు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య జట్టు 4-0తో విజయ దుందుభి మోగించింది. ఒక మ్యాచ్ రద్దైంది. ఈ సారి తొలి మ్యాచ్ జరిగే మెక్‌లీన్ పార్క్‌లో వాతావరణం పొడిగా ఉండనుంది.

న్యూజిలాండ్ ఆటగాళ్లపై భారత సారథి విరాట్ కోహ్లీకి మంచి అవగాహనే ఉంది. వారు గట్టి పోటీనిస్తారని ఊహిస్తున్నాడు. ఆ జట్టు మూడో ర్యాంకులో ఉండటం కొన్నేళ్లుగా న్యూజిలాండ్ ఎంత నిలకడగా ఆడుతుందన్న దానికి ఉదాహరణ. గత సిరీస్‌లో వారిని ముంబయిలో ఓడించాం.

మిగతా అన్ని మ్యాచుల్లో గట్టి పోటీనిచ్చారు. ఆ జట్టు సమతూకంగా ఉందని మాకు తెలుసు. ప్రత్యర్థి ఆటగాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. సక్రమంగా, నిబద్ధతతో క్రికెట్ ఆడే కివీస్‌ను కచ్చితంగా అభినందించి తీరాల్సిందే అని మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశంలో కోహ్లీ అన్నాడు.

ఓపెనర్ శిఖర్ ధావన్ ఫామ్‌లో లేకపోవడం భారత్‌ను వేధిస్తున్న ప్రధాన సమస్య. గత 9 మ్యాచుల్లో అతడి అత్యధిక స్కోరు 35 మాత్రమే. ధోనీని ఏ స్థానంలో ఆడించాలన్న విషయంపై స్పష్టత లేదు. సస్పెండైన హార్దిక్ పాండ్య వచ్చే వరకు జట్టును సమతూకంగా ఉంచడం కోహ్లీకి కష్టమే! యువ ఆటగాడు రిషభ్ పంత్‌ను ఇంగ్లాండ్ లయన్స్‌పై ఓపెనింగ్ దించుతున్నారంటే జాతీయ జట్టుకు మరో ఓపెనర్‌ను సిద్ధం చేస్తున్నారన్నట్టే! ఈ సిరీస్‌కు ఎంపికైన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌కు తొలి మూడు వన్డేల్లో అవకాశం దొరక్కపోవచ్చు. ధావన్‌ను కొనసాగించొచ్చు. అంబటి రాయుడు ఎంపికైనప్పటికీ నాలుగో స్థానంలో ఆడిస్తారో లేదో తెలియడం లేదు. ఆసీస్ సిరీస్‌లో అతడు ఫామ్‌లో కనిపించలేదు. నేపియర్‌లో భారీ స్కోరుకు అవకాశం ఉండటంతో దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్‌ను ముందు పంపించే అవకాశం ఉంది.

బౌలింగ్ విభాగం విషయానికి వస్తే భువనేశ్వర్, మహ్మద్ షమి పేస్ బాధ్యతలు తీసుకోనున్నారు. మూడో పేసర్‌గా మహ్మద్ సిరాజ్, ఖలీల్ అహ్మద్‌లో ఎవరో ఒకరికి కోహ్లీ తుది జట్టులో చోటివ్వొచ్చు. న్యూజిలాండ్ టాప్ ఆర్డర్ అద్భుతంగా కనిపిస్తోంది. ఆ జట్టులో ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌లో ఒకరైన సారథి కేన్ విలియమ్సన్ నిలకడకు మారుపేరు. రాస్‌టేలర్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. 2018లో కోహ్లీ తర్వాత ఎక్కువ సగటు (92) అతడికే ఉంది. తమ జట్టులో చేసుకోవాల్సిన మార్పుల గురించి శ్రీలంక సిరీస్‌లో గమనించామని తొలి మ్యాచ్‌కు ముందు విలియమ్సన్ అన్నాడు. ఏదేమైనప్పటికీ తొలి మ్యాచ్ గెలిచి సిరీస్‌లో శుభారంభం చేయాలని రెండు జట్లు ఉవ్విళ్లూరుతున్నాయి.

**భారత్**: విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, మహేంద్ర సింగ్ ధోనీ, కేదార్ జాదవ్, దినేశ్ కార్తీక్, విజయ్ శంకర్, శుభ్‌మన్ గిల్, యుజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ షమి, భువనేశ్వర్ కుమార్, మహ్మద్ సిరాజ్, ఖలీల్ అహ్మద్

**న్యూజిలాండ్**: కేన్ విలియమ్సన్, రాస్ టేలర్, టామ్ లేథమ్, మార్టిన్ గప్తిల్, కొలిన్ డి గ్రాండ్‌హోమ్, ట్రెంట్ బౌల్ట్, హెన్రీ నికోల్స్, డగ్ బ్రాస్‌వెల్, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, కొలిన్ మున్రో, ఇష్ సోధి, మిచెల్ శాంట్నర్, టిమ్ సౌథీ.

# కేరళ శబరిమలలోనే ఎందుకలా..!?

శబరిమల ఆలయంలోకి ఇద్దరు మహిళలు ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకున్న నేపథ్యంలో తమకు కూడా పోలీసులు అలాంటి భద్రతే కల్పించాలని మలంకారా ఆర్థోడాక్స్ సిరియన్ చర్చ డిమాండ్ చేసింది. గత కొన్ని రోజులుగా జాకోబైట్ సిరియన్ చర్చి మలంకార ఆర్థోడాక్స్ సిరియన్ చర్చిల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరాయి. ఈ రెండు చర్చిల మధ్య గొడవలు కూడా జరిగాయి.

"శబరిమల పూజలకు సంబంధించిన అంశం. దీనిపై మేము ఎలాంటి వ్యాఖ్యలు చేయం. అదే సమయంలో మహిళలు ఆలయంలోకి ప్రవేశించడాన్ని తప్పుపట్టడంలేదు. సుప్రీం కోర్టు ఆర్డరును అమలు చేసిన పోలీసులు అదే ఆదేశాలను చర్చిలకు ఎందుకు వర్తింపజేయడం లేదు" అని ప్రశ్నించారు మలాంకారా ఆర్థోడాక్స్ సిరియన్ చర్చి అధికార ప్రతినిధి ఫాదర్ జాన్ అబ్రహాం కొనత్. "మహిళలు అయ్యప్ప దర్శనానికి పోలీసుల సహకారం కోరిఉండొచ్చు. దానికి సాక్ష్యం లేదు. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే మహిళలను ఆలయంలోకి ప్రవేశింపజేశారనైతే మేము అనుకోవడం లేదు. ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడేందుకు ప్రభుత్వం శ్రమిస్తోంది.అది ప్రభుత్వం బాధ్యత కూడా. " అని చెప్పారు జాకోబైట్ చర్చి అధికార ప్రతినిధి కురియాకోస్ మార్ థియోఫోలిస్. మలంకారీ చర్చిలో మెజార్టీ సభ్యులు ఆర్థోడాక్స్ విభాగంకు చెందిన వారుండగా... వారికంటే తక్కువ సంఖ్యలో జాకోబైట్ సంఘం వారున్నారు.

ఆర్థోడాక్స్ చర్చి హెడ్ క్వార్టర్స్ కొట్టాయంలో ఉంది. ఈ మధ్యనే పరివోం మరియు కొత్తమంగళంలో చర్చి అధికారాల విషయంలో రెండు వర్గాల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. అంతేకాదు రెండు వర్గాల వారు భౌతికంగా దాడులు కూడా చేసుకున్నారు. ఈ క్రమంలోనే చర్చి అధికారాలు ఆర్థోడాక్స్ వర్గానికే చెందుతాయని సుప్రీం కోర్టు తీర్పు చెప్పడంతో తీర్పుకు వ్యతిరేకంగా జాకోబైట్ వర్గానికి చెందిన వారు భారీ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఆర్థోడాక్స్ వర్గానికి చెందిన చర్చి ఫాదర్లు చర్చిలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడం కూడా జరిగింది.

ఇదిలా ఉంటే రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితిపై న్యాయపరమైన పరిష్కారం రావాలని తాము కోరుకుంటున్నట్లు కేరళ క్యాథలిక్ బిషప్ కౌన్సిల్ డిమాండ్ చేస్తోంది.

ఇద్దరు మహిళలు కొండపై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారనే అంశం రాజకీయ రంగు పులుముకుంటోందని...పరిస్థితి చేయిదాటకముందే న్యాయస్థానం కల్పించుకుని ఒక పరిష్కార మార్గం కనుగొనాలని కేరళ క్యాథలిక్ బిషప్స్ కౌన్సిల్ అధికార ప్రతినిధి ఫాధర్ వర్గీస్ వల్లిక్కట్ కోరారు.



### విజయ్ మాల్యా ఆర్థిక నేరస్తుడే...

# ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు

బ్యాంకులకు వేల కోట్లు రుణాలు ఎగవేసి లండన్‌లో తలదాచుకుంటున్న లిక్కర్ బ్యారన్ విజయ్ మాల్యాను ముంబై ప్రత్యేక కోర్టు పారిపోయిన ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. తన ఆస్తులను అన్నిటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చని ఆర్డర్ పాస్ చేసింది. కోర్టు ఇచ్చిన ఆర్డర్ పై స్టే ఇవ్వాలని తను అప్పీలు చేసుకునేందుకు మరింత సమయం ఇవ్వాలన్న మాల్యా అభ్యర్థనను కోర్టు తోసి పుచ్చింది. కేసు విచారణను 5 ఫిబ్రవరికి వాయిదా వేసింది. కోర్టు ఇచ్చిన ఆర్డర్‌తో ఆర్థిక నేరగాళ్లకోసం కొత్తగా తీసుకొచ్చిన చట్టంలో తొలి ఆర్థిక నేరస్తుడిగా విజయ్ మాల్యా నిలిచాడు. ఆర్థిక నేరగాళ్ల కోసం కొత్త చట్టాన్ని ప్రభుత్వం గతేడాది ఆగస్టులో తీసుకొచ్చింది. ముంబైలోని ప్రత్యేక కోర్టులో విజయ్ మాల్యాను ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించాలని ఆయన కేసులను విచారణ చేస్తున్న ఈడీ అప్లికేషన్ దాఖలు చేసింది. కేసును విచారణ చేసిన ప్రత్యేక కోర్టు ఈడీ పెట్టిన అప్లికేషన్‌కు అనుకూలంగా విజయ్ మాల్యాను పారిపోయిన ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించింది.

మొదటి పేజీ తరువాయి

### వారానికి ఆరు రోజులపాటు

# ఏజెన్సీలో విధులు నిర్వర్తించాలి

అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మొదలుకొని డివిజన్ స్థాయి అధికారి వరకు అందరూ ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని శెలవు పెట్టాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులో సత్వరమే పనులు పూర్తి చేయాలన్నారు. ప్రతీ గ్రామానికి అంబులెన్స్ వెళ్లేలా అధికారులు రోడ్లు వెడల్పు చేయాలన్నారు. మన్యంలో ప్రతీ గిరిజన కుటుంబానికి విద్యుత్ సౌకర్యం, ప్రతీ గ్రామానికి రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ప్రతీ గ్రామానికి, మండలానికి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సోలార్ సదుపాయాలున్న గ్రామానికి గ్రిడ్ సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. మన్యంలో ప్రతీ గ్రామానికి టెలిఫోన్ సేవలు, ఏపీ ఫైబర్ నెట్ సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు. అన్ని సబ్ సెంటర్లలో కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసి పేదల కలలు సాకరం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు విధిగా స్కూలుకు హాజరై విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల భర్తీకి సన్నాహాలు చేపడతామన్నారు.

అనంతరం హుకుంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి వసతి గృహంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని చెప్పారు. వసతి గృహంలో 24 గంటలూ వాచ్‌మెన్ ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పిఓ డికె బాలాజీ, సబ్‌కలెక్టర్ డా. వేంకటేశ్వర్ సలిజామల, డిఎస్‌పి రాజ్‌కమల్, ఐటిడిఎ ఏపిఓ విఎస్ ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయకుమార్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపావల్లే అభివృద్ధి జరగలేదు

బెంబేలెత్తుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు ఇచ్చామంటూ కేంద్ర మంత్రి గడ్కరీ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని సీఎం చెప్పారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌కే ఎక్కువ నిధులు కేటాయించారన్నారు. ఒక్క బుల్లెట్ రైలు ప్రాజెక్టుకే రూ.లక్ష కోట్లకుపైగా కేటాయించారని చంద్రబాబు ఆరోపించారు. ఏపీకి ఇచ్చినవన్నీ టోల్ పెట్టి వసూలు చేసే రోడ్లేనని.. ఏదో ఏపీని ఉద్ధరించినట్లు భాజపా నేతలు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పోలవరం నిర్మాణంలో జాప్యం చేస్తున్నారని, డీపీఆర్-2 ఆమోదంలో ఏడాది జాప్యానికి గడ్కరీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రానికైనా ప్రధాని మోదీ అంగీకారంతోనే నిధులు కేటాయిస్తున్నారని సీఎం మండిపడ్డారు.

**ప్రజాస్వామ్యంలో అనుమానాలకు తావులేదు**

ఈవీఎంలపై అంతర్జాతీయంగా సైబర్ నిపుణుల హెచ్చరికల అంశాన్ని నేతల వద్ద చంద్రబాబు ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఎలా చేయవచ్చో రుజువులు చూపారని, ప్రజాస్వామ్యంలో అనుమానాలకు తావులేదన్నారు. ఓటు ఎవరికి పడిందనే సంశయం ఉండకూడదన్నారు. సంశయాత్మక ప్రజాస్వామ్యం చేటుదాయకమని చెప్పారు. తెదేపా పోరాటం వల్లే వీవీప్యాట్ రశీదులు అమల్లోకి తెచ్చారన్నారు. వీవీప్యాట్ కూడా 100 శాతం నియోజకవర్గాల్లో అమలు చేయడం లేదని.. దీనిపై జాతీయస్థాయిలో చర్చిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 22 పార్టీల ప్రతినిధులతో త్వరలోనే ఈసీని కలుస్తామని సీఎం వివరించారు. 120 దేశాల్లో ఈవీఎంలను అమలు చేయడం లేదని.. కేవలం 20దేశాల్లోనే ఈవీఎంల వినియోగం ఉందని చెప్పారు. ఈవీఎంలపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని నేతలకు చంద్రబాబు సూచించారు.

## కుస్తీ పండుగకు సర్వం సిద్ధం

ఉంటాయి. బాల కేసరికి 52 కేజీలనుంచి 65 కేజీల వరకూ తలపడవచ్చు. టైటిల్ సీనియర్ వెయిట్ కోసం 82 కేజీల నుంచి 120 కేజీల వరకూ పోటీ ఉంటుంది. రెజ్లింగ్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం నాకౌట్ తరహాలో ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు రాజు పహిల్వాన్ తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డ్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరై రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9550441355 నెంబర్‌కు ఫోన్ చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## రహదారులకు నిధులు మంజూరు

నుండి నరుకుళ్ళపాడు రూ.1.05కోట్లు, ఆత్కూరు నుండి పినపాక గ్రామానికి రూ.1.75కోట్లు, పూరగుట్ట అప్రోచ్ రోడ్డుకు రూ.1కోటి, గణపవరం నుండి టి.గన్నవరం రోడ్డుకు రూ.90లక్షలు, గడ్డమణుగు గ్రామం నుండి విద్యానగర్ వరకు రూ.1.30కోట్లు మంజూరయ్యాయి. గ్రావెల్ రహదారుల నిమిత్తం మైలవరం మండలానికి రూ.2.06కోట్లు, రెడ్డిగూడెం మండలానికి రూ.1.42కోట్లు, జి.కొండూరు మండలానికి రూ.1.91కోట్లు, ఇబ్రహీంపట్నం మండలానికి రూ.33లక్షలు మంజూరయ్యాయి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మరో రూ.3.05కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులలో కొండపల్లి ఖిల్లాకు రూ.9.25కోట్లు, కందులపాడు నుండి గంగినేనిపాలెంకు రూ.4కోట్లు, కందులపాడు నుండి గంగిపాలెం వయా ఎర్రుపాలెంకు రూ.17కోట్లు మంజూరైనట్లు ఆ ప్రకటనలో వివరించారు.

# లెక్కలను సరిచేసేందుకే కాంగ్రెస్‌ను పక్కనబెట్టాం

## సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్

కోల్‌కతా: భారతీయ జనతాపార్టీ ఓటమే లక్ష్యంగా తమ వైరాన్ని సైతం పక్కనబెట్టి సమాజ్‌వాదీ, బహుజన్ సమాజ్ పార్టీలు చేతులు కలిపాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ కలిసి మహాకూటమిగా ఏర్పడ్డాయి. కాగా ఈ కూటమి నుంచి కాంగ్రెస్‌ను దూరంగా పెట్టాయి. అయితే కాంగ్రెస్ మీద తమకు గౌరం ఉందని, కానీ ఎన్నికల్లో లెక్కలను సరిచేసేందుకే ఆ పార్టీని పక్కనబెట్టాల్సి వచ్చిందని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తెలిపారు.

పశ్చిమ్‌బంగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నేతృత్వంలో కోల్‌కతా వేదికగా ఇటీవల ప్రతిపక్షాల ఐక్యతా ర్యాలీ జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి హాజరైన అఖిలేశ్ పీటీఐ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన యూపీ ఎన్నికల గురించి ప్రస్తావించారు. భాజపా తరచూ కులాల గురించి ప్రస్తావిస్తోంది. అందుకే మేం కూడా ఎన్నికల లెక్కలను సరిచేయాలని నిర్ణయించాం. ఇందులో భాగంగానే బీఎస్పీ, ఆర్ఎల్‌డీ ఇతర పార్టీలతో కలిసి పొత్తు పెట్టుకున్నాం. కాంగ్రెస్ కోసం రెండు సీట్లను వదిలేశాం. అయినప్పటికీ కాంగ్రెస్‌తో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తున్నాం అని అఖిలేశ్ చెప్పుకొచ్చారు.

ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు సుముఖంగా ఉన్నారా అని ప్రశ్నించగా.. అది ఇప్పుడే చెప్పలేం. ఎన్నికల తర్వాతే దానిపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. తమ హయాంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ఎన్నికల లెక్కలు సరిగా లేకపోవడం వల్లే 2017 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోయిందని అఖిలేశ్ అన్నారు. అది పునరావృతం కాకుండా ఉండేందుకే ఈ మహాకూటమిని ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

# బాబు దోపిడీ చూడలేకే బయటకు వచ్చా

- బాబును నమ్మితే రాష్ట్రం సర్వనాశనమవుతుంది
- టీడీపీలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను
- రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి

హైదరాబాద్ః వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిశారు. మంగళవారం సాయంత్రం తన సోదరుడు, ముఖ్య అనుచరులతో కలిసి.. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో జగన్‌తో భేటీ అయ్యారు. తాజా రాజకీయాలతో పాటూ పార్టీలో చేరికపై చర్చించారు. దాదాపు గంటసేపు ఈ భేటీ కొనసాగగా.. ఈ నెల 31న జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుబోతున్నట్లు మేడా మల్లికార్జున్ రెడ్డి ప్రకటించారు.

**టీడీపీ నుంచి మేడా సస్పెండ్**

జగన్‌తో భేటీ తర్వాత మాట్లాడిన మేడా.. చంద్రబాబుపై ఫైరయ్యారు. చంద్రబాబు గంజాయి వనం నుంచి.. వైఎస్ జగన్ తులసివనంలోకి వచ్చినట్టుందన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో టీడీపీలో చాలా ఇబ్బందులు పడ్డానని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీ, ప్రజాస్వామ్య విలువలు లేని చంద్రబాబు దగ్గర ఉండలేక బయటకు వచ్చినన్నారు. టీడీపీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని.. బాబు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని.. ఆయన చెప్పేదొకటి, చేసేది మరొకటి అంటూ మండిపడ్డారు. రుణమాఫీ పేరుతో రైతుల్ని, మహిళల్ని మోసం చేశారని.. యువత, కాపుల్ని కూడా నట్టేట ముంచారని విమర్శించారు.

## నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన
# పార్లమెంటరీ కమిటీ బృందం



మధురవాడః ప్రస్తుతం జివిఎంసి పరిధిలో అమలవుతున్న ప్రాజెక్టులను పరిశీలించి వాటి పరిస్థితులను స్థానిక అధికారులను అడిగి తెలుసుకుంది పార్లమెంటరీ కమిటీ బృందం. కమిటీ బృందం పర్యటనలో భాగంగా జివిఎంసి జోన్ వన్ పరిధి 5వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డులో అమలవుతున్న జిందాల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం ప్లాంట్‌కు సంబంధించి వివరాలను ఇంచార్జీ కమిటీ పార్లమెంటరీ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో మొక్కలను నాటారు. కార్యక్రమంలో భాగంగా ఐదవ వార్డు పరిధిలో వాంబే కాలనీ సమీపంలో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న టిడ్కో ఇళ్ల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు ఎంపీ కేసినేని నాని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు నాణ్యత ప్రమాణాలతో పాటు ప్రజలకు ఏ రకంగా ఉపయోగపడతాయనే దాన్ని తెలుసుకు నేందుకు కమిటీ బృందం పర్యటన జరుపు తుందని తెలిపారు.

ప్రస్తుతం జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు పారదర్శకంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందించేవిధంగా అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు .ఈ పర్యటనలో ఎంపీ కేసినేని నాని, రాష్ట్రాలకు చెందిన ఎంపీలు గోపాల్ కృష్ణ, పరుశురామ్, ఆర్ఎస్ భారతి కర్ణాటక, మాజీ డిజిపి ఎంపీ రామ్మూర్తి పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు పలు సూచనలు, సలహాలివ్వనున్నట్లు ఎంపీలు తెలిపారు . ఈ పర్యటనలో జోన్ వన్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు, జివిఎంసి అదనపు కమిషనర్ మూర్తి ,యుసిడి పిడి శ్రీనివాస్ ,హౌసింగ్ పిడి ప్రసాద్ ,టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్ జోన్ 1 ఏసిపి కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అందుబాటులో అంగన్వాడీ భవనం

నాతవరంః మాసయ్యపేటలో నూతనంగా అంగన్వాడీ భవనం నిర్మించారు. రూ.10లక్షల అంచనా వ్యయంతో దీన్ని నిర్మించారు. ఇక్కడ ప్రజలు తరచుగటా దూర ప్రాంతాలకు వెళ్తంటారు. ఇదే సమయంలో చిన్నారులకు అంగన్వాడీ కేంద్రమే శరణ్యం. ఇది కూడా అద్దె ఇంటిలో నిర్వహించే వారు. వర్షం వస్తే కారిపోయేది. తాజాగా మంత్రి అయ్యన్నపాత్రుడు ఇక్కడ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. దీంతో నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం కేంద్రాన్ని కొత్త భవనంలో నిర్వహిస్తున్నారు.

# వరి కుప్ప దగ్ధం



కొయ్యూరు : మండలంలోని వరి కుప్ప దగ్ధమై సుమారు 50వేల ఆస్తి నష్టం సంభ వించింది. మండలంలోని శరభన్న పాలెంనకు చెందిన కాకర బోడమ్మకు చెందిన వరి కుప్ప మంగళవారం దగ్ధమౌతుం డటంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వ డంతో హుటా హుటిన వచ్చిన ప్పటికీ 80శాతం కుప్ప తగుల బడిపోయింది. ఈ విషయమై విఆర్‌ఒ ఈశ్వరికి ఫిర్యాదు చేయగా కాలిపోయిన వరి కుప్పను పరిశీలించి తహశీల్దార్ కార్యాలయంలో నివేదిస్తా మన్నారు.

కాగా నష్టపరిహారం ఇప్పించాలని బోడమ్మ కోరింది.

# చెరకు బకాయిల కోసం రైతులు ఎదురు చూపు

యలమంచిలి రూరల్ః ఏటికొప్పాక సుగర్ ప్యాక్టరీ పరిధిలో బకాయిల కోసం చెరకు రైతులు ఎదురు చూస్తున్నారు. మండల పరిధిలోని రైతులందరూ గత ఏడాది చెరకును ఏటికొప్పాక ప్యాక్టరీకి సరఫరా చేశారు. గత ఏడాది సరఫరా చేసిన చెరకు టన్నుకు రూ.2100 మాత్రమే ఇచ్చారని, మిగతా బకాయిలు చెల్లించలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఏటికొప్పాక ప్యాక్టరీ ప్రభుత్వం ఆర్థిక సాయం కూడా చేసిందని పాలకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఇంత వరకు బకాయిలు చెల్లించలేదని ప్రశ్నిస్తున్నారు. సంక్రాంతి ముందు బకాయిలు అందుతాయని రైతులు ఎంతో ఆశించారు. కానీ అందలేదు. మండలంలో గత ఏడాది 1200 ఎకరాల్లో చెరకు సాగు చేసిన రైతులు ఈ ఏడాది కేవలం 736 ఎకరాల్లో మాత్రమే పంటను సాగు చేశారు.

ఇప్పటికైనా బిల్లులు సకాలంలో చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఇంకా సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

# ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ!?



అరకులోయః టౌన్‌షిప్‌లో ప్రభుత్వ ఆదేశాల మెరకు రెండు రోజులకె ముచ్చటగా అక్కడక్కడ, ఆయా దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల నిషేధం ప్లాస్టిక్ సామాన్ల నిషేధం అని ప్లాస్టిక్ వాడితే జరిమాన అని స్థానిక అధికారులు హడావుడి చేసి నేటికీ కొన్ని దుకాణాల్లో దర్శన మిస్తున్నా ప్లాస్టిక్ కవర్లను నిషేధించకపోవడాన్ని పలువురు స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ టౌన్‌షిప్‌లోనె కాదు మారుమూల పంచాయతీలలో మారు మూల గ్రామాల్లో కూడ ప్లాస్టిక్ కవర్లు ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. వీటి మీద స్థానిక అధికార యంత్రాంగం దృష్టి సారించి నివారణా మార్గం చూడాలని పలువురు కోరుతున్నారు.



# ఆటోలకు జనసేన స్టిక్కర్లు



నర్సీపట్నం : జనసేన టీమ్ పిడికిలి వాళ్లు పంపిణీ చేసిన ఆటో స్టిక్కర్లను నర్సీపట్నం జనసేన నాయకులు ద్వారపూడి జగదీష్, మారిశెట్టి రాజా, తాతబాబు, శ్రీధర్‌లు మంగళవారం స్టిక్కర్లు అతికించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారం వస్తే ఉచిత గ్యాస్ పంపిణీ, విద్య, వైద్యం అందుతుందని జనసేన పార్టీతోనే ప్రజాసంక్షేమ పథకాలు సాధ్యమని తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించాలి

రావికమతంః మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్‌కు డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు వినతిపత్రం అందజేశారు. నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలు పండక రైతులు అల్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకోవాలని కలెక్టర్‌ని కోరామని డిసిఎంఎస్ చైర్మన్ తెలిపారు.డిసిఎంఎస్‌ను ప్రభుత్వం ద్వారా వ్యాపారాన్ని వృద్ధి చేసే కార్యక్రమాల్లో భాగస్వాములు చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావికమతం మండలం మాజీ ఉపాధ్యక్షుడు గంటా ఈశ్వరరావు పాల్గొన్నారు.

## 26 నుంచి గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు

రోలుగుంటః ఈ నెల 26 నుంచి 28 తేదీ వరకూ మండలం నిండుగొండ గ్రామంలో మూడు రోజుల పాటు శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ సుర్ల బాబులనాయుడు తెలిపారు. ఉత్సవమూర్తులను నైపుణ్యం గల కళాకారులతో తయారు చేయించి సిద్దంగా ఉంచామన్నారు. ఈ నెల 26న గ్రామవీధుల్లో ఉత్సవ మూర్తులను ఊరేగించి, ఉత్సవ స్థలంలో ప్రతిష్ట చేయడం ద్వారా ఉత్సవాలు ప్రారంభమవుతా యన్నారు. 27న పగటి వేషాలు, రాత్రి గ్రామ వీధుల్లో స్టేజి ప్రోగ్రాంలు ఉంటాయన్నారు. 28న అనుపు ఉత్సవం జరుగుతుందని, ఉత్సవాలను గ్రామస్థులు విజయవంతం చేయా లని కోరారు.

# లైఫ్ ట్యాక్స్ రద్దుతో ఆటో కార్మికుల సంబరాలు



కంచరపాలెంః ఆటో కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఆటో కార్మికులలో జోష్‌ను నింపిందని 41వ వార్డు టిడిపి అధ్యక్షుడు పెంటకోట త్రినాధర్ రావు అన్నారు. ఆటోలకు లైఫ్ ట్యాక్స్ రద్దు చేసిన సందర్భంగా వార్డు పరిధి ఐటిఐ కూడలి ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఆటో కార్మికులంతా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా వృద్ధాప్య, వితంతు, హిజ్రాలకు, కిడ్నీ బాధితులకు తదితర 12 రకాల పింఛనులకు సంబంధించిన ప్రస్తుత పింఛనును రెట్టింపు చేసి వారికి ఒక పెద్ద కొడుకుగా, అన్నగా చంద్రబాబు వారి హృదయాలలో నిలిచిపోయారన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు వార్డు ప్రజలను సంక్షేమ పథకాలలో భాగస్వాములను చేస్తూ ప్రజల మన్ననలను అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమాంబ ఆటోస్టాండ్, ఊర్వశి, ఆశివానిపాలెం, 104 ఏరియా ఆటో స్టాండ్ కార్మికులు ఎం. అప్పలరాజు, సిహెచ్. రాము, కె. పైడిరాజు, పి. రాము, జె. శ్రీను, పి. సత్యనారాయణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.


# 25న సర్వే తోట వేలం

కొయ్యూరుః మండలంలో బాలారం రెవెన్యూ పరిధి మల్లవరంలో సర్వే తోటను వేలం వేయనున్నట్లు తహశీల్దార్ సరళా నైటింగేల్ తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబరు 39/1, 42/1లో 54 ఎకరాలలో సర్వే తోట ఉందని పేర్కొన్నారు. దీనిని ఈ నెల 25న వేలం వేస్తామని తెలిపారు. వేలంలో పాల్గనే వారు విధిగా రూ.5వేల ధరావత్తు(డిపాజిట్) చెల్లించాలని పేర్కొన్నారు.



**1వవార్డు పరిధిలో గల శ్రీ నగర్, జై భీంనగర్ లో మంగళవారం గడప గడప కు నవరత్నాలు కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రారంభమైన పాదయాత్ర లో స్థానిక ప్రజలు ను స్వయంగా కలుసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రజలు నీటి ఎద్దడి రోజు రోజుకు పెద్ద సమస్యగా మారిందని వాపోయారు. స్థానిక సమస్యలను పరిష్కరించుటలో స్థానిక ఎశ్రీఖు విఫలం అయ్యారని ప్రజలు పలికారు. రానున్న రోజులలో అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని వైస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి మీరు ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక భూత్ అధ్యక్షుడు ఇమ్మంది సత్యనారాయణ మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.**

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఒ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ అమృతకుమార్

గొలుగొండ : పాఠశాలల మోనట రింగ్‌లో భాగంగా చీడిగుమ్మల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి టి.అమృతకుమార్ మంగళవారం ఆకస్మికంగా సందర్శిం చారు. 3వ తరగతి విద్యార్థులకు ఆంగ్లం బోధించు ఉపాధ్యాయులను గమనించి సూచనలు ఇచ్చారు. విద్యార్థులు ఆంగ్లం డబుల్ రూల్ నోటు పుస్తకాలను పరిశీలించి ప్రతీ అక్షరం రెండు రూళ్లకు తాకినట్లు రాయాలని విద్యార్థు లకు సూచించారు. అదే పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామకృష్ణ 4వ తరగతి పిల్లలకు నల్లబల్లపై గుండ్రంగా అన్ని అక్షరాత క్రమాన్ని పాటిస్తూ తెలుగు, ఆంగ్లంలో రాయడం పిల్లలు అనుకరించంతో ని పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఆట, పాట,ట్యాబ్‌ల ద్వారా జరిగే ఆనందలహరి అభ్యాసం(ఎఎల్ఎ) జరుగుతున్న పోలవరం ప్రాథమిక పాఠశాల సందర్శించారు. పాఠశాల ఆకర్షణీయంగా పరిశుభ్రంగా పిల్లలు అనుసరించి చేసిన కృత్యాలు ట్యాబ్ ద్వారా అభ్యసనం ఎంతో బాగుందన్నారు. అదే విధంగా దిబ్బలపాలెం ప్రాథమిక పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. గుడ్లు సరఫరా లేకపోవడంతో మండలానికి సరఫరా చేస్తున్న సప్లయర్‌కు ఫోన్ చేసి పాఠశాలకు గుడ్లను సరఫరా చేయాలని ఆదేశించారు.

## పంచగ్రామల భూసమస్యపై 48గం॥ల నిరాహారదీక్ష పోస్టర్ ఆవిష్కరణ



సింహాచలం :అడివివరం వెంకటాపురం చీమలాపల్లి వేపగుంట పురుషోత్తపురం మొదలగు పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ సమైఖ్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 28 వరకు 48 గంటల పాటు నిరాహారదీక్ష సింహాచలం జంక్షన్ లో చపట్టనున్న నేపథ్యంలో దీక్షకు సంబంధించిన పోస్టర్ ను స్థానిక కళ్యాణమండపంలో మాజీ వైస్ ఛాన్సలర్ కె వి రమణ ముఖ్య అతిథిగా హాజరై పోస్టరును ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంఘము కార్యదర్శి టి వి కృష్ణంరాజు అధ్యక్షుడు వై కె నాయుడు బి రమణి కె .సన్యాశిరావు సత్యనారయణ కె ఆర్ కె ప్రసాద్ వి నారాయణరావు వెంకటేశ్వరరావు బి సూర్యనారాయణ సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల్లోకి జనసేన పార్టీ గుర్తు




మధురవాడః జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో మహావిశాఖ 5వ వార్డు పరిధిలోని రైతుబజార్ వద్ద జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్‌తో టీ పంపిణీ చేస్తూ ఆ పార్టీ గుర్తును ప్రజల్లోకి వెళ్లే విధంగా వినూత్నంగా ప్రచారం చేసారు .పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీకి ఎన్నికల కమిషన్ ఎన్నికల గుర్తుగా గాజు గ్లాస్ ఇచ్చిన విషయం విదితమే .ఎక్కువుగా టీ షాపుల్లో కనిపించే ఆ గ్లాసును ప్రజల్లోకి వెళ్లేవిధంగా ఆ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతు బజార్ వద్ద టీ గాజు గ్లాసులతో టీని ఉచితంగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు పార్టీ తరుపున ఎన్నో కార్యక్రమాలు చేశామని ఇప్పుడు ప్రజలను ఆకర్షించేలా పార్టీ గుర్తును ప్రజలకు చేరువయ్యేలా చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.వి. కృష్ణయ్య , 4వ వార్డు నుంచి సంతోష్ నాయుడు, సుబ్రమణ్యం, 5వ వార్డు నుంచి శ్రీకాంత్ ,ఈశ్వరరెడ్డి , నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు .

# టిడిపి ప్రభుత్వ కుట్రను త్రిప్పికొట్టండి

చిట్టివలసః జ్యూట్‌మిల్లు అక్రమలాకౌట్, మిల్లుతెరిపించాలనే డిమాండ్‌పై ఈరోజు(22-1-19)న విజయవాడలో కార్మిక శాఖా మంత్రి శ్రీపితాని సత్యన్నారాయణ క్యాంపు కార్యాలయంలో మంత్రితో పాటు జిల్లా మంత్రి గంటా శ్రీనివాసరావు, జాయింట్ కమీషన్ లేబర్ , 5 కార్మిక సంఘాలు, జూట్ యాజమాన్యంతో చర్చలు జరిగాయి. ఈ చర్చలు కార్మికులకు, కోర్టు తీర్పుకు విరుద్ధంగా జరిగాయి. చిట్టివలస జూట్ మిల్లును తెరిపించి కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు, పరిహారం ఇవ్వాలనే చర్చను సిఐటియు చేయగా యాజమాన్యం తరపున కార్మిక మంత్రి మిల్లును పూర్తిగా మూసివేయడానికి, కార్మికుల బకాయిలు చెల్లింపుకు గానీ, 5 వేల కుటుంబాలను ఆదుకోవడానికి కానీ కనీసం చర్చించలేదు. అందువల్ల ఈ చర్చలు పూర్తిగా విఫలమయ్యాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని, యాజమాన్య వైఖరిని సిఐటియు పూర్తిగా వ్యతిరేకించడంతోపాటు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని కార్మికులకు న్యాయం జరిగే విధంగా మిల్లును తెరిపించాలనే వాదనను వినిపించింది. కానీ మిగిలిన 4 యూనియన్లు ప్రభుత్వం, యాజమాన్యం వైఖరికి మద్దతుగా నిలిచి కార్మికులు ద్రోహం చేసే విధంగా వ్యవహరించాయి.

విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, చిట్టివలసలో ఉన్న జూట్‌మిల్లును తెరిపించి, కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను పరిహారంతో సహా వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉన్నాం. ఇటీవల ఆందోళనలు, నిరాహారదీక్షలు, సభలు నిర్వహించడమైనది. చిట్టివలస జూట్‌మిల్లు మూతబడి సుమారు 10సంవత్సరాలు కావస్తోంది. ఈ 10 సంవత్సరాల కాలంలో సుమారు 2137 మంది కార్మికులు రిటైర్ అయ్యారు. వాళ్లకు బకాయి జీతాలుకానీ, ఫైనల్ సెటిల్‌మెంట్ కానీ నేటికీ చెల్లించలేదు. రిటైర్మెంట్ అయిన కార్మికులతో సహా అందరికీ బకాయిలు సుమారు రు.149.9 కోట్లు వడ్డీతో సహా 190 కోట్లు చెల్లించాలని లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును నేటికీ అమలు చేయలేదు. కార్మికుల బకాయిలు కోర్టుతీర్పు ప్రకారం 2012 వరకు కాకుండా మిగిలిన ఈ 5 సం॥లకు కూడా రూ.450 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించాలి. చిట్టివలస జూట్‌మిల్లు లాకౌట్ చట్టవ్యతిరేకమని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెం.1265 జారీ చేసింది. కంపెనీ ఆస్తుల్ని కూడా అటాచ్ పెట్టింది. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ ప్రకారం కార్మికులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం నేడు జూట్ యాజమాన్యానికి వకాల్తా పుచ్చుకుని మిల్లును శాశ్వతంగా మూసివేయడానికి కుట్ర చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం విశాఖ జిల్లాలోనే అనకాపల్లి తుంపాల సుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి జి.ఓ జారీ చేసి 31 కోట్లు ఇవ్వడానికి ఆమోదించి ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ ఫ్యాక్టరీ కార్మికులకు ఇప్పటికి 250 మందికి 12 కోట్లు బకాయి కూడా చెల్లించింది.

తెలుగుదేశం ప్రభుత్వం కూడా అనేక సందర్భాల్లో చిట్టివలస జూట్‌మిల్లును తెరిపిస్తామని హామీనిచ్చింది. ఈ హామీని నిలబెట్టుకునేలా కాకుండా దీనికి విరుద్ధంగా నేడు చర్చల్లో టిడిపి ప్రభుత్వం తన వైఖరిని తీసుకున్నది.

# విజయభాను సంపాదకీయం

## పల్లెల అభివృద్ధి

కేసీఆర్ మళ్ళా ముఖ్యమంత్రి పదవి చేపట్టడంతో రాష్ట్ర అభివృద్ధి గమనంపై మరింత దృఢ విశ్వాసం ప్రజల్లో ఏర్పడ్డది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తన ప్రసంగంలో రాష్ట్రం సాధించిన విజయాలను, దేశంలోనే తలమానికంగా తళు కులాడుతున్న తీరును చక్కగా వివరించారు. గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి సమాధానం విన్నప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, పరిపాలన తీరుతెన్నులపై ప్రజలకు మరింత ధీమా ఏర్పడ్డది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ప్రభుత్వ వ్యూహాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తన సహజశైలిలో అత్యంత విపులంగా సాధారణ పౌరులకు కూడా అర్థమయ్యే రీతిలో వివరించారు. అభివృద్ధి పథకాలు, గణాంకాలంటే సామాన్యులకు అర్థం కానివనే ధోరణికి భిన్నంగా ముఖ్యమంత్రి మొదటినుంచి ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రతి ఒక్క అంశాన్ని గోరుముద్దలు పెట్టినట్టు ప్రజలకు వివరిస్తుంటారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రుణాలకు సంబంధించి, నీటి పారుదల ప్రాజెక్టులపై, ఇతర పరిపాలనాపర అంశాలపై కేసీఆర్ చెప్పిన అంశాలు కొందరు గిట్టనివారు చేస్తున్న దుష్ప్రచారాన్ని పటాపంచలు చేశా యి. వచ్చే ఐదేండ్లలో మొత్తం రెవెన్యూ పది లక్షల కోట్ల మేర ఉంటుందని, దీనిని జాగ్రత్తగా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.2.40 లక్షలు రుణాలు తీర్చడానికి సరిపోతుందని, ఈ రుణాలను సక్రమంగా చెల్లించడం వల్ల మళ్లా రూ.1.3 లక్షల కోట్ల మేర రుణాలు తీసుకోవడానికి అర్హత లభిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిమితులకు లోబడి రుణాలు తీసుకుంటున్నది. ఈ రుణాలను కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం సహేతుకంగా వినియోగిస్తున్నది. ఎంత కాదన్నా, వచ్చే ఐదేండ్లలో వేతనాలు, ఇతర ఖర్చులు పక్కనపెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేతిలో అభివృద్ధి కోసం వెచ్చించడానికి నిధులు ఐదు లక్షల కోట్లు ఉంటాయని సీఎం వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ అభివృద్ధిపై శ్రద్ధ పెట్టలేదు కనుకనే ఇక్కడి సమాజం ఛిన్నాభిన్నమైంది. పల్లెలు కకావికలమయ్యాయి. రుణాలను సక్రమంగా వినియోగించలేదు. ప్రాజెక్టుల వల్ల కాంట్రాక్ట ర్లు, నాయకులు బతికారు తప్ప, పొలాలకు నీళ్లు రాలేదు. ప్రజల దప్పిక తీరలేదు. కానీ కేసీఆర్ పాలన ప్రజాసంక్షేమం లక్ష్యంగానే సాగుతున్నదని గత నాలుగున్నరేండ్ల పాలన వల్ల స్పష్టమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం అనేక సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. 2014 ఎన్నిక ల్లో హామీ ఇవ్వని 72 కొత్త పథకాలను అమలు చేసింది. కేసీఆర్ పథకాలు ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రవేశపెట్టేవి కాదని దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రజల అవసరాలను, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ పథకాలను ప్రవేశపెడుతున్నారు. నీటి పారుదల ప్రాజెక్టులను కూడా అత్యంత వేగంగా పూర్తిచేస్తున్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల మొత్తం అంచనా 2.25 లక్షల కోట్ల రూపాయలు కాగా, ఇప్పటివరకు.. 1.07 లక్ష కోట్లు వెచ్చించారు. అతిత్వరలో ప్రాజెక్టులన్నీ పూర్తిచేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటు దేశంలోనే అత్యధికంగా 17.17 శాతం ఉండటం అసాధారణం. పైగా ఈ ఏడాది 29.93 శాతం వృద్ధిరేటుతో దూసుకుపోతున్నది. జీఎస్టీ వసూళ్లలో కూడా మన రాష్ట్రమే అగ్రస్థానంలో ఉన్నదని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కేంద్రం అందిస్తున్న తోడ్పాటుకు సంబంధించి వెల్లడించిన విషయాలు ఆలోచింపదగినవి. మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయ పథకాల కోసం 24 వేల కోట్లు ఇవ్వాలని ఫైనాన్స్ కమిషన్ సూచించింది. అయినా కేంద్రం 24 రూపాయలు కూడా ఇవ్వలేదు. గత నాలుగేండ్లు కేంద్రం తెలంగాణ పట్ల ఏ మాత్రం సౌహార్ద్రపూరితంగా లేదు. కేంద్రంలో మన అనుకూల ప్రభుత్వమే కనుక ఉంటే కనీసం మరో లక్ష కోట్ల రూపాయల మేర అదనపు నిధులు వస్తాయని ముఖ్యమం త్రి వివరించారు. కేంద్రంలో తెలంగాణ రాజకీయశక్తి కీలకపాత్ర పోషించాలే తప్ప, జాతీయ పార్టీల ముందు చేతులు కట్టుకొని నిలబడే వారివల్ల ప్రయోజనం ఉండదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్రాభివృద్ధి, సామాజిక ప్రాధాన్యాల విషయంలో అత్యంత స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. సంక్షేమ పథకాలను కట్టుదిట్టంగా అమలుచేయడంతో పాటు, గ్రామస్థాయిలో రహదారుల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని వెల్లడించారు. అడవుల పరిరక్షణపై కూడా పట్టుదలగా ఉన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించే సమగ్ర ప్రణాళికను అమలు చేసే క్రమంలో ఉన్నారు. ఇందులో రైతు సమన్వయ సమితులు కీలక పాత్రపోషిస్తాయి.

# భూదార్ లక్ష్యాలు పూర్తి చేయండి

### ప్రాజక్ట్ మిషన్ డైరక్టర్ సి.హెచ్.విజయకుమార్



విజయనగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూదార్ కార్యక్రమం త్వరితగతిన పూర్తిచేయాలని భూదార్ ప్రాజక్ట్ మిషన్ డైరక్టర్ సి.హెచ్.విజయకుమార్ అన్నారు. మంగళవారం కలక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల నుండి ఐడి నెంబర్లు ఇచ్చే కార్యక్రమంపై ప్రత్యేక దృషిష్ట పెట్టాలన్నారు. ఈ నెలాఖరికి 80 శాతం , వచ్చేనెలకు 90 శాతం పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాల వారు గ్రామాల వారీగా ప్రణాళిక తయారుచేసుకోవాలని సూచించారు. ఈ ప్రాజక్టు వల్ల సరిహద్దు సమస్యలు భూససమంమస్యలు రావని, అన్నారు. ఖచ్చితమైన రికార్డు ఉన్న భూములకు వెంటనే నెంబర్లు ఇవ్వాలన్నారు. సమస్యలుంటే ప్రక్కన పెట్టి సదు పాయాలు కల్పించాలన్నారు. జగ్గయ్యపేటలో సబ్ డివిజన్ చేసి నెంబర్లు ఇచ్చామని స్పందన వచ్చిందని అన్నారు. భూమికి సంబంధించిరికార్డులు ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు. భూలావాదేవీలు సులభతరమౌ తాయన్నారు. సర్వేరాళ్ళు జరిపినా, ఆక్రమణ జరిగినా క్షణాల్లో యాప్‌ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. మేప్‌లో ఈస్టింగ్, నార్తింగ్‌గా చేసి ప్లాట్‌గా భూమిని చేసి సరిహద్దు అమర్చడం జరిగిందన్నారు. తాత్కాలిక నెంబర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి అయిన తర్వాత జూన్ నుండి శాశ్వత నెంబర్లు జనరేట్ అవుతాయన్నరు. తాహసిల్దార్లే కీలక పాత్ర వహించాలన్నారు. కొత్తవలస, వేపాడ, ఆర్.బి.పురం, పార్వతీపురం, గుర్ల, ఎస్.కోట, విజయనగరం మండలాల తహసిల్దార్‌తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సె.సి కె.వెంకట రమణారెడ్డి జిల్లాలో భూరికార్డులు అప్‌లోడింగ్ వివరాలు తెలిపారు.

టేండ్ సబ్ డివిజన్ లక్ష్యం 26,33,758 రాకార్డులను అప్‌లోడ్ చేసామని, 4,74,009 అప్‌లోడ్ చేయాలని వివరించారఅ. 82 శాతం అయిందని, ఇంకా 18 శాతం ఉందని తెలిపారు.

# 571 మందికి నూతన పింఛన్లు

కొయ్యూరు : మండలంలోని ఆశగా ఎదురు చూస్తున్న కొత్త పెన్షన్‌దారులకు పెన్షన్లు ఇవ్వనున్నామని ఎంపిడిఒ ఎస్‌కె.రహమాన్ తెలిపారు. జన్మభూమిలో 300 మంది దరఖాస్తులు చేసుకోగా అంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారు 524 మందితో కలిపి ఒక్క జన్మభూమిలో వచ్చిన దరఖాస్తుల్లో 47 మందికి పింఛన్లు మంజూరు అయిందన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మాష్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో

## దంపతలకు పతకాలు

భీమునిపట్నం : 38వ ఆంధ్రప్రదేశ్ మాష్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2019 లో కందుకూరి. లావణ్య, కందు కూరి నాగేశ్వరరావులు కర్నూలు లో జరిగిన చాంపియన్ షిప్ పోతోల్లో లో పతకాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేఖరు లతో మాట్లాడుతూ లావణ్య కు 5 కిలోమీటర్ల నడక పోటీలో ప్రధమ స్థానం గోల్డ్ మెడల్, 800 మీటర్ల పరుగు పోటీలో ద్వితీయ స్థానం సిల్వర్ మెడల్, 100 మీటర్ల పరుగు పోటీలో ప్రధమ స్థానం గోల్డ్ మెడల్ లు గెలుచుకున్నారు. అదేవిధంగా కె.నాగేశ్వరరావుకు ట్రిపుల్ జంప్ లో ద్వితీయ స్థానం, సిల్వర్ మెడల్ ,200 మీటర్ల పరుగు పోటీలో బ్రాంజ్ మెడల్ , 80 మీటర్ల హయ్యర్ లో మూడవ స్థానం బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. వచ్చే నెల 5 నుంచి 10వ తేదీ వరకూ గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జరగబోయే నేషనల్ మాష్టర్స్ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు.



# పడుపు ఊబిలో పడతి

### - మభ్యపెట్టి మహిళలను వ్యభిచార గృహాలకు తరలిస్తున్న ముఠాలు
### - మైనర్ బాలికలను వదలని వైనం...



చోడవరం : మహిళలను మభ్యపెట్టి, లోబరుచుకుని దేశ, విదేశాల్లోని వ్యభిచార గృహాలకు అక్రమ రవాణా పెద్ద ఎత్తున సాగుతోంది. ఏటా వందల మంది ముంబై, గోవా, కోల్‌కతా సహా ప్రధాన పట్టణాలు, నగరాల్లోని నరక కూపాలకు తరలిపోతున్నారు. జాతీయ నేర గణాంక నివేదికలోని అంశాల ప్రకారం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తమిళనాడు, మహా రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. 2016లో దేశవ్యాప్తంగా 4,941 మంది మహిళలను వ్యభిచారం కోసం అక్రమ రవాణా చేయగా, వారిలో 14.89 శాతం మంది ఏ.పి.కు చెందిన వారే. గతేడాది మానవ అక్రమ రవాణాకు సంబంధించి రాష్ట్రంలో 239 కేసులు నమోదుకాగా, 355 మంది దాని బారిన పడ్డారు. ఈ తరహా నేరాలకు సంబంధించిన సంఘటనల్లో 2.94 శాతం ఏ.పి.లోనే చోటుచేసుకున్నాయి.అక్రమ రవాణా ముఠాలు నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో పేదరికం, నిరక్షరాస్యత, ఉపాధిలేమితో బాధపడుతున్న వారిని గుర్తించి ఉపాధి పేరిట ఎరవేస్తున్నారు. దశాబ్దాల కిందట ఆయా ప్రాంతాల నుండి ముంబై, గోవా, కోల్‌కతా తదితర ప్రాంతాలకు తరలివెళ్లి అక్కడ స్థిరపడిన బాధితులే ఇప్పుడు అక్రమరవాణాదారుల అవతారమెత్తు తున్నారు. గతేడాది దాదాపు 44 మంది మైనర్ బాలికలను తరలించారు. కొంతమంది ఏదో ఉపాధి లభిస్తుం దనుకుని వెళ్లి, అక్కడ నరక కూపంలో చిక్కుకు పోతుండగా, మరికొంత మంది కుటుంభ సభ్యుల బలవంతంతోనే అందులోకి నెట్టబడు తున్నారు. మహిళల అక్రమ రవాణా కేసుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేయ డంలో ముందు న్నప్పటికి, ... దోషులకు ఖచ్చితంగా శిక్షలు పడేలా చూడ టంలో పోలీసులు విఫలమవు తున్నారు. మరోవైపు ఈ నేరాల నియంత్రణపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక శ్రద్ద చూపకపోవటం, ముఠాల కార్యకలాపాలపై నియంత్రణ లేకపోవడంతో దీని బారిన పడుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని ప్రజా సంఘాలు ఆరోపి స్తున్నాయి. దీనిపై ఉన్నతాది కారులు మరింత శ్రద్ద వహించి మహిళల మాన, ప్రాణాలను కాపాడ వలసిందిగా సి.పి.ఐ., మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కవి సమయం

## పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం

| మాసం : పుష్య; తిథి : విదియ ఉ.7.05; తదియ రా.తె.4.46; మఘ రా.1.23; ప.వ.2.12ల 3.42 | బుధవారం 23 -01 -2019 |
|---|---|

**మేషం :** ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. **వృషభం :** బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం :** దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. **కర్కాటకం :** వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. **సింహం :** పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య :** ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల :** నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. **వృశ్చికం :** రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కను పరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు :** ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం :** గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. **కుంభం :** వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. **మీనం :** సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన



# వేంకటేశ్వరుని సత్య లీలలు..

## సంకీర్తన



నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయ న కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వా మికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసు లోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణ యించమని భృగుమహర్షిని పంపుతారు. అరి కాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్య లోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మ దేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అంది స్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నా రు. ఆలుమగలిద్దరూ ఒకే అనుభూతిలో లయిం చి ఉండగా ఆ అనునాదం అనంతమై విస్తరిం చింది. భృవిగు రాక వారిని ఆటంక పరచ లేదు. దాంతో వారు ఆయన రాకకి స్పందించ లేదు. బ్రహ్మకు భూలోకంలో ఆలయాలుం డవని శపించిన భృగువు, నేరుగా కైలాసానికి వెళ్ళాడు.

కైలాసంలో శివపార్వ తులు నాట్యంలో లీనమై ఉన్నారు. ఆది దంపతులతో బాటు గణపతి కుమారస్వామి సహితంగా నందీ భృంగీ, రుద గణాలు ఆ పారవశ్యంలో ఉన్నారు. ఇక్కడా భృగు మహర్షికి స్వాగత సత్కారాలు లభించ లేదు. పార్వతీపరమేశ్వరులు తాళం తప్పకుండా చేస్తున్న నాట్యం సర్వసృష్టికీ శృతిలయలై ఉంది. అహంకార రహితుడై ఉండి ఉంటే భృగు మహర్షి, ఆది దేవుడు నాట్యమాపి తనని పలక రించే వరకూ సహజంగా, భక్తిగా, వేచి ఉండేవాడు. కానీ భృగువుకి అదనపు శక్తి ఉంది. దాని తాలూకూ అహంకారమూ ఉంది. కాబట్టి భక్తుడు భగవంతుడి కోసం వేచి ఉండటం కాదు, భగవంతుడే భక్తుడి రాక కోసం మెళకు వతో ఉండాలనుకున్నాడు. దాంతో ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేక లింగాకృతికే తప్ప పరమే శ్వరుడి రూపానికి అర్చనలుండ రాదని శపించి వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడ లక్ష్మీనారాయణు లు చదరంగ వినోదంలో ఉన్నారు. సత్యలోకంలో బ్రహ్మ సరస్వతుల హృదయాలు సంగీత భరితమైతే, కైలాసంలో శివపార్వతుల తనువులు నాట్యగతిలోల యించి ఉన్నారు. వైకుంఠంలో లక్ష్మీ విష్ణువులు మేధస్సు పరంగా చదరంగ క్రీడలో మునిగి ఉన్నారు. సృష్టి స్థితి లయకారులం కదా అని త్రిమూర్తుల్లో ఎవరూ ఇల్లాలితో గడపటానికి టైం లేదు. బిజీగా ఉన్నాం అనలేదు, అను కోలేదు.

క్రీడా వినోదంలో మునిగి ఉన్న శ్రీహరి శ్రీదేవిలను చూశాడు భృగువు. అప్పటికే ఆగ్ర హం హద్దులు దాటి ఉంది. కాలెత్తి మహా విష్ణు వు వక్షస్థలంపై తన్నాడు. గుండెలపై తన్నిన బిడ్డ ణ్ణి చూసిన తండ్రిలా శాంతంగా చిరునవ్వు నవ్వా డు శ్రీహరి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## లారీ ప్రమాదంలో ఒకరు మృతి



విజయనగరం: జిల్లాలో పార్వతీపురం వైపు వెళ్తున్న రప దారిలో నర్సిపురం గ్రామ సమీపంలో మంగళవారం విజయ బ్యాంకు కూడలి వద్ద లారీ ఢీకొని ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. మృతుడు వైకె.ఎం. నగర్‌కు చెందిన పులి వెంకట్(55)గా పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ఈనెల 25న "ఎస్సీ,ఎస్టీ ధర్నా

విజయనగరం : (పార్వతీపురం): భూ కొనుగోలు పథకం చంద్రబాబు బూటకమని, పేదల విద్యను దూరాం చేసారనిఉప ప్రణాళిక నిధులు గోల్‌మాల్ అయ్యాయని "పోతారు..మా ఉసురు తగిలి" అనే నినాదంతో ఈనెల 25వ తేదీన జిల్లా కలక్టరేట్ వద్ద ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం నిర్వహణలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గోకా రమేష్‌బాబు దళి మహా సభ జిల్లా అధ్యక్షులు గంటాన అప్పారావు తెలిపారు. మంగళవారం పార్వతీపురం సిపిఐ కార్యాలయంలో సంఘ సమావేశం జరిగింది. ఇందులో మాట్లా డుతూ పశుసంవర్ధక శాఖలో ఎస్సీఎస్టీ నిధులు ఏమయ్యామో ఎవరికీ తెలియదని, అలాగే రైతు రథాల మాయాజాలం డప్పు చర్మకారులకు ఉపాధి లేదని ఆవేదన వ్యక్తం చేవారు. జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు పి. షన్ముణరావు మాట్లాడుతూ అంబేద్కర్ భవనాలు పందులకు నివాసాలుగా మారాయని, ఎస్సీ కార్పరేషన్ రుణాలు, చట్టాలు అమలు కావడం లేదని విచారం వ్యక్తం చేవారు. ఈ మేరకు గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులుఎ రాకోటి గోపాలరావు, శీరపు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఆసియన్, ఆఫ్రికన్ ఫుట్‌బాల్ జట్ల సందడి





విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు నగరంలోని వివిద కళాశాలకు చెందిన ఆసియన్ ఫుట్‌బాల్ ఆటగాళ్ళు, ఆఫ్రికా దేశ ఫుట్ బాల్ ఆటగాళ్ళు మద్య స్నేహ పుర్వక పోటీలను నిర్వహించారు. గీతం మెడికల్ కళాశాల మైధానంలో జరిగిన ఈ పోటీలలో. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వివిధ దేశాల విద్యార్థుల మద్య స్నేహ పూర్వక సంభందాలను పెంచడానికి ఈ తరహ పోటీలు ఉపయోగ పడతాయని బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

## చిట్టివలస జ్యూట్ మిల్లును తెరిపించాలిని వినతి పత్రం



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్లు ను తెరిపించాలిని కార్మికులకు ఇవ్వవలసిన బకాయులను పరిహారంతో సహ వెంటనే చెల్లించే విదం గా ప్రభుత్వం తో మాట్లాడాలని కార్మిక శాఖ మంత్రివర్యులు పితాని సత్యనారాయణ కు సిఐటియు నాయుకులు వినతి పత్రం అందజేసారు. మంత్రివర్యులుతో వారు మాట్లా డుతూ చిట్టివలస జ్యూట్ మిల్లు మూతపడి సుమారు పది సంవత్సరాలు కావస్తున్నా కార్మికులకు బకా యు గాని జీతాలు గానీ ఫైనల్ సెటిల్ మెంట్ గానీ నేటికి చేలించలేదని, సుమారు 149 కోట్లు వడ్డీ తో సహ 190 కోట్లు చెల్లించాలని. లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును నేటికీ అమలు చేయలేదని కోర్టు తీర్పు ప్రకారం 2012 వరకు కాకుండా మిగిలిన ఈ ఐదు సంవత్సరాలతో కలిపి సుమారు 450 కోట్లు రూపాయులు చెల్లించాలని అన్నారు. ఎన్నికల ముందు తరువాత కూడా తెలుగుదేశం ప్రభుత్వం అనేక సందర్భాల్లో చిట్టివలస జ్యూట్ మిల్లు తెరిపిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంతవరకు ఏమి జరగ లేదని. కేవలం 50 కోట్లు ఖర్చు పెడితే వంద టన్నులు సామర్ద్యం కలిగిన మిల్లును ప్రారంబించు కోవచ్చు అని అతి తక్కువ పెట్టుబడి తో ప్రత్యక్షంగా ఐదు వేలు కుటుం బాలు పరోక్షంగా లక్ష కుటుంబాలకు ఉపాదికలిప్పించే జ్యూట్ మిల్లు కు ప్రభుత్వం గ్యారంటి ఇచ్చి కార్మికులకు ఉపాదిని కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో సిఐ టియు నాయుకులు ఆర్ ఎస్.ఎన్. మూర్తి, సాడి.సూరి బాబు, రవ్వ.నరసింగరావు, జీ.కోటేశ్వరరావు, ఎస్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 10 మంది టీడీపీ కార్యకర్తలు వైసిపిలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

రోలుగుంట : వైసిపి చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో రోలుగుంట మండలం నిండుకొండ గ్రామం నుండి పది మంది తెలుగుదేశం కార్యకర్తలు వైయస్సార్ పార్టీలో చేరారు. నిండుగొండ టీడీపీ కార్యకర్తలు శెట్టి రామకృష్ణ, గాలి రమేష్, శివకుమార్, శ్రీను, అక్షత్ అప్పలనాయుడు, సత్యనారాయణ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ధర్మశ్రీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయ మన్నారు.

దీనికి నూతనంగా పార్టీలో చేరిన వారు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పలనాయుడు, శెట్టి సత్యనారాయణ, సూరిబాబు, భాస్కరరావు, వెంకట్రావు, రాజారావు వివిధ గ్రామం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు చంద్రన్న కానుక



గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గం, 68వవార్డు ఎమ్మెల్యే గణబాబు తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పతకంశెట్టి గణబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆటోలకు జీవితకాలం పన్నులను తొలగించి సంచలనాత్మక నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే బడుగు, బలహీన వర్గాలకు, నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా రూ.5లకే కడుపునిండా టిఫిన్, భోజనం అందజేస్తున్నారని, ప్రమాదవశాత్తు చనిపోయిన వాళ్లకు చంద్రన్న బీమా ద్వారా కుటుంబం ఆదు కుంటుందని, వైద్యం చేయించు కోలేని నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం వేల రూపాయలు అందజేస్తుందని, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా ఇప్పటికే అనేక పక్కా గృహాలు కట్టించి ఇచ్చిందని, రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో తేవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వవార్డు అధ్యక్షులు నారపల్లి సత్తిరాజు, కుమారు, అప్పారావు, తులసీరాంతో పాటు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టచ్ మీ నాట్

విజయనగరం: జిల్లాలో ప్రతిపక్ష, పాలక పార్టీల తీరు ఆశ్చర్యం కల్గిస్తుంది. ముఖ్యంగా గట్టిగా పనిచేస్తున్నాదని భావిస్తున్న వైయస్సాఆర్ సిపి కూడా కొన్ని విషయాల్లో మినహాయింపు లేకుండా ఉంది. ఎవరు ఎప్పుడు వస్తారు..పార్టీలో కార్యక్రమాలేంటి అంతా అప్పటికప్పుడే నిర్ణయిస్తూ..ఎవరు ప్రచార బాధ్యతలను బుజాన వేసుకుంటారో తెలియని గందరగోళం ఏర్పడింది. ఇంక కొందరు నాయకులు పార్టీ కార్యాలయాలకు కేవలం ప్రెస్‌మీట్స్‌కు తప్ప మిగతా వేళల్లో కానరారు. వచ్చినా ఎవరిపని వారిదే. సరైన సమాచారం కూడా ఉండదు. నన్నుముట్టుకోకు నా మాల కాకి అనే చందంగా ఏ విషయమైనా పెద్దలను అడగండి అంటారు. ఆ పెద్దలకు ఎవరికీ అందుబాటులో ఉండరు. ఉన్నా ఒక నాయకుడి పేరు చెబుతారు.

వారు నాకేం విషయం తెలీదని తప్పించుకుంటారు. మూఉ బ్రాంచ్‌ల ఏకైక పార్టీగా పేరు పొందిన వైయస్సాఆర్ సిపి మూడు ప్రాంతాల్లో చెప్పిన విషయమై ఒకటే అవుతుంది. కానీ ఎందుకు పత్రికల్లో ఒకే ప్రకటన మూడు ప్రాంతాల నుంచి వస్తుంది. ఎందుకిస్తారో వారికే వారికే తెలియదు. సమన్వయత లేకుండా టచ్ మీ నాట్ అంటూ తిరిగేస్తున్నారు.

## గిరిపుత్రులకు అండగా పవన్ కళ్యాణ్

నర్సీపట్నం : ఐటిడిఎ వ్యవస్థను బలపరిచి, గిరిజన ప్రజలకు అందాల్సిన అభివృద్ధి ఫలాలు సక్రమంగా అందించే విధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు (సోషల్ జస్టిస్ విభాగం) అశోక్ బయపురెడ్డి అన్నారు. మంగళవారం ఈ నెల 23న పాడేరులోని పవన్ పర్యటనకు సంబంధించి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పాడేరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద మధ్యాహ్నం 1 గంటకు పవన్ బహిరంగ సభ ఉంటుం దన్నారు. బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా, గిరిజన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్లతో సభ జరుగుతుందన్నారు. గిరిజన సమస్యలు,అభివృద్ధి నమూనా వేదికగా జనసేన జాగృతం కాబోతుందని పేర్కొన్నారు కావున ఈ సభకు భారీ ఎత్తున నర్సీపట్నం నుంచి నాయ కులు, కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



పవన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలియజేస్తున్న అశోక్

## ఆంధ్రాబ్యాంక్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



ఏజకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : విశ్రాంత ఉద్యోగుల సేవలుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నర్సీపట్నం ఆంధ్రబ్యాంక్ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ విశ్రాంత ఉద్యోగిని ఏజె బేగం మంగళవారం నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆంధ్రాబ్యాంకులో పెన్షన్ కోసం ఖాతా తెరిచామని తమ ఆర్థిక లావాదేవీల కోసం బ్యాంకుకు వెళితే వ అద్ధులమని కూడా చూడకుండా తమ పట్ల బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగుల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరు దయార్ధ హఅదయం కలిగి గౌరవ మర్యాదలతో వ్యవహరిస్తారని అదేవిధంగా ప్రభుత్వం సైతం విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక స్థానం కల్పించి తమను ఆదుకుంటుందని పేర్కొన్నారు అయితే ఇందుకు భిన్నంగా విశ్రాంత ఉద్యోగుల పట్ల ఆంధ్ర బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు తమను బాధ కలిగిస్తుందన్నారు బ్యాంక్ సిబ్బంది వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఇప్పటికైనా బ్యాంక్ సిబ్బంది తీరు మార్చుకుని వృద్దులకు మెరుగైన సేవలు అందజేయాలని ఏజే బేగం, వెలగా సన్యాసయ్య తోపాటు పలు వురు విశ్రాంత ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఆంధ్రాబ్యాంక్ సిబ్బంది ఖాతాదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఇటీవల కాలంలో పలు రకాలైన ఆరోపణలు వినిపించడం గమనార్హం.

## సమసమాజ నిర్మాణానికి ఓటు పునాది : సాల్మన్‌రాజు

విజయనగరం: సామాన్య మానవుని చేతిలో ఒక వజ్రా యుధమని ఓటు హక్కు సమసమాజ నిర్మాణానికి పునాదులు వేస్తుందని ఆర్.డి.ఓ సాల్మన్‌రాజు అన్నారు. స్థానిక ఏ.యు ప్రాంగంణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయోటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి వృకృత్వ, వ్యాసరచ్న పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే కాబోయే ఓటర్లని ఓటర్లు చైతన్యవంతమైతేనే భవిష్యత్‌తరాలకు మంచి పాలన అందించగలమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 8 నియోజకవర్గస్థాయిల్లో జరుగుతున్న ఈ పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డి.టి., పి.రామకృష్ణన్, డాక్టర్ ఎం.నరసింహమూర్తి పాల్గొని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## వచ్చే నెల 4న మహోదయం..లక్షలాది మంది భక్తుల రాక



విజయనగరం: పవిత్ర చంపావతి నది సంఘమ స్థలి పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో మహా సముద్ర తీరంలో వచ్చే నెల 4వ తేదీన మహోదయం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆర్‌డిఓ కార్యాలయ పరిపాలనాధికారి పి.కాళీ విశ్వనాథం తెలిపారు. సుమారు 3 లక్షల మంది భక్తులు హాజరౌతారని అంచనా ఉందన్నారు. ఆ రోజు ఉదయం 6గంటల 36 నిమి షాలకు పుణ్య కాల ఘడియ లున్నాయని భక్తులు అక్కడ స్నానాలు చేసి సమీప దేవాలయా లను దర్శించుకుంటారని తెలిపారు. పోలస్, కోష్టగార్డ్, మైరెన్, తహ సిల్దార్, ఎంపిడి ఓలతో మహొ దయ కార్యక్రమ స్థలాలను పరిశీలించామని తెలిపారు. భక్తులు సముద్రంలో ఎంతవరకు వెళ్ళ వచ్చు, సురక్షిత ప్రాంతాలు గుర్తిం చామని, తొక్కిసలాట జరగ కుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వాహనాలనిలుపుదల, వైద్య ఆరోగ్య శిబిరాలు, రద్దీ నివారణకు పోలీసుల బందోబస్తీ, అంబులెన్స్, ఫైర్ సిబ్బంది., విద్యుత్ ఆటంకాలు లేకుండా చర్యలు, లైటింగ్, విద్యుత్, జనరేటర్లు, అదనపు బస్సులు, మద్య అమ్మకాల నివారణ తదితర అంశాలపై చర్చించారు. కోనాడ దేవస్థానం ఇ.ఓ బి.ఎల్.నగేష్ మహొదయ విశిష్టత వివరించారు.

## అటవీ హక్కులను కాలరాస్తున్న పాలకులు, అధికారులు

### - ఆర్వోఎఫ్ఆర్ అమల్లో జాప్యం - హక్కు పత్రాల కోసం ఆదివాసీల ఎదురుచూపులు

చోడవరం: విశాఖ గిరిజన ప్రాంతంలో భూమి లేని వేలాది ఆదివాసీ కుటుంబాలు తరతరాలుగా పోడు వ్యవసాయంపైననే ఆధారపడి జీవిస్తున్నారు. 2016లో అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్వో.ఎఫ్.ఆర్ ) అమల్లోకి వచ్చింది. ఈ చట్టంతో తమ సాగులో ఉన్న భూమలపై హక్కులు పొందవచ్చునన్న గిరిపుత్రులకు పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో ఏటా నిరాశ ఎదురవుతోంది. మూడు విడతల్లో 52,368 మంది హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో 8,839 మంది క్లైయింలను అధికారులు తిరస్కరించారు. వీటిపై ఎటువంటి చర్యలు లేవు. ఏదోవిధంగా ఇప్పటివరకు హక్కు పత్రాలు పొందిన వారి భూములు నేటికీ అటవీశాఖ పరిధిలోనే ఉన్నాయి. అటవీ హక్కుల చట్టం అమల్లోకి వచ్చినా పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టాల కోసం యేళ్ల తరబడి గిరిజనులు నిరీక్షిస్తూనేయున్నారు. చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 2007 నుండి 2013 వరకు రెండు విడతల క్రింద గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు హక్కు పత్రాలు జారీ అయ్యాయి. తొలివిడత 29,396 మందికి 56,412.02 ఎకరాల అటవీ భూములకు హక్కు పత్రాలు జారీ అయ్యాయి. రెండవ విడత 2,521 మందికి 7,319.42 ఎకరాలకు, ఇప్పటివరకు 31,917 మందికి 63,731.44 ఎకరాల అటవీ భూములకు హక్కు పత్రాలు పంపిణీ అయ్యాయి. 3వ విడత 12,101 మందికి 24,744.64 ఎకరాల సాగుభూములకు హక్కు పత్రాల కోసం దరఖాస్తులు దాఖలు చేసారు. అటవీ భూముల సాగుదారులను గుర్తించేందుకు 3 ఏళ్ల క్రితమే ఎఫ్.ఆర్సీ కమిటీ సభ్యులు గ్రామ సభల్లో తీర్మానాలు చేసారు. అధికారులు సర్వే పూర్తి చేసారు. భూముల వివరాలతో డేటా/మ్యాపింగు సిద్దం చేసి అటవీశాఖకు ప్రతిపాదించారు. పలు సాంకేతిక అభ్యంతరాలతో మూడేళ్లుగా హక్కు పత్రాల జారీ పడకేసింది. ఇప్పటికైనా వీటిని రెవిన్యూ భూములుగా గుర్తించాల్సిందిగా గిరిజన వర్గాలు, ప్రజా సంఘాలు డిమాండు చేస్తున్నాయి. అప్పుడే తమ సేద్యానికి తోడ్పాటు అందుతుందని ఆదివాసీ గిరిరైతాంగం ఆశ చెందు తున్నారు. చట్టం అమల్లోకి వచ్చి పుష్కరకాలం పూర్తయినాతమ సాగులో ఉన్న అటవీ భూములపై హక్కు పత్రాలు పొందేందుకు గిరిజనులకు ఏళ్లతరబడి చిక్కులు తొలగడం లేదు. 2015 డిశెంబర్ 13కు ముందునుండి పోడు వ్యవసాయం చేసుకుం టున్నట్లు శాటిలైట్ వెరిఫికేషన్ నిర్ధారణలో జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. రిజర్వు ఫారెస్టు పరిధిలో లేని క్లైయింలకు, వి.ఎస్.ఎస్. భూములకు సంబంధించి వ్యక్తిగత క్లైయింలకు హక్కు పత్రాలు మంజూరు కావని అటవీ అధికారులు చెబుతున్నారు.

## ఇంటింటా జనబాట కార్యక్రమం

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలో పెదబడ్డేపల్లిలో జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ప్రతీ ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్దాంతాలు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. జనసేన పార్టీ అధికారం వస్తే ఉచిత గ్యాస్ పంపిణీ, విద్య, వైద్యం అందుతుందని జనసేన పార్టీతోనే ప్రజాసంక్షేమ పథకాలు సాధ్యమని తెలిపారు. అనంతరం ఎన్ఆర్ఐ కాలిఫోర్నియా టీమ్ పంపిన క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ సరోజినిదేవి, జనసేన నర్సీపట్నం నాయకులు జగదీష్, అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, అశోక్ బయపురెడ్డి, శివ, చక్రవర్తి, మన్యం రాజు పాల్గొన్నారు.

# పవన్ బహిరంగసభను విజయవంతం చెయ్యండి

## కార్యకర్తలుకు నర్సింహమూర్తి పిలుపు




పరవాడ: నేడు విశాఖజిల్లా పాడేరులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన జరగనున్న నేపథ్యంలో నాయకులు కార్యకర్తలు యువత అధిక సంఖ్యలో పాల్గొని పవన్ బహిరంగసభను విజయవంతం చేయ్యలని జనసేన నాయకులు గుంటూరు వెంకట నర్సింహామూర్తి, మోటూరు సన్యాసినాయుడు, బొద్దపు శ్రీనివాస్ కాసులు, సర్యసిద్ది సన్యాసిరాజు మంగళవారము యాభైఅరోవ వార్డు లంకెలపాలెందరణి రియల్ ఎస్టేట్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. పెందుర్తి పార్టీ కార్యాలయం నుండి సుమారుగా 2000 జెనసైనికులు పాడేరు సభలోపొల్గొని ఈసభను విజయవంతము చేయాలని అయన కోరారు. అనంతరము అతిథిలు మాట్లడుతూ జనసేనపార్టి సామాన్యుడి పార్టీ అని రాష్ట్రఅభివృద్ధి జనసేనపార్టితోనే సాద్యపడుతుందని ఈ సందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, బొద్దపు హరేష్, త్రినాధ్ తథితర్లు పాలుగొన్నారు.

# రోడ్డు విస్తరణ ఎప్పుడూ...

అరకులోయ : అరకులోయ ప్రాంతం ఎల్లప్పుడు దేశ,విదేశాల పర్యాటకులతో రక రకాల కరీదైన వాహనాలతో రోడ్డు ఎప్పుడు బారి రద్దిగా ఉంటుంది. దీని వల్ల పర్యాటకుల వాహనాలేకె కాదు స్తానీకుల వాహనాలకు రోడ్డు ఇరుకుగా ఉండి తరచు రోజు ఏదో ప్రమాదం జరుగుతూనే ఉంటుంది.దీనివల్ల అటు పర్యాటకులు ఇటు స్తానీకులు రోజు రోజుకు అనేక ఇబ్బందులు పడుతూనె అప్పట్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అరకులోయ పర్యాటక ప్రాంతం కదా అరకులోయ టౌన్ షిప్‌లో రోడ్డు విస్తరణ చేస్తామని చెప్పి మరచి పోయారు అలగే నేటి ప్రభుత్వం కుడా అరకులోయ టౌన్ షిప్ లో రోడ్డు విస్తరణ చేస్తామని చెప్పి అక్కడ డక్కడ రోడ్డుకు పక్కన కొన్ని ఏళ్ళ నుండి మార్కింగ్ లు గీతాలు గీస్తున్నరె తప్ప రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఆలస్యంగా మొదలు పెట్టినా లోతెరు రోడ్డు అయిన విస్తరణ అయ్యింది కాని ఎప్పుడు రద్దీగా ఉండే అరకులోయ విశాఖ రోడ్డు మాత్రం ఎప్పుడు విస్తరణ అవుద్దో అప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారణ అవుద్దని మంగళవారం నాడు పలువురు స్తానీకులు అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మండల వ్యవస్థ ప్రధానం

## ఉపముఖ్యమంత్రి చినరాజప్ప



పెద్దాపురం: ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి మండల వ్యవస్థను ఆనాటి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రవేశపట్టారని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. మంగళ వారం పెద్దాపురంలో నూతనంగా నిర్మించిన మండల ప్రజాపరిషత్ భవనంలో ఎంపిపి గుడాల రమేష్ అధ్యక్షతన తొలిసారిగా సమావేశమైన సర్వసభ్య సమావేశానికి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని మట్లాడారు. ఆనాడు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మండల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. నియోజకవర్గం లో నాలుగున్నర సంవత్సరాలలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండలంలోని అధికారులను, మాజీ సర్పంచులను, ఎంపిటిసిలను అభినందనలు తెలియజేశారు. ఎంపిపి, జెడ్‌పిటిసి అధికారులు మంత్రిని సన్మానించారు. అనంతరం జన్మభూమి లో విశేష సేవలందించిన కాపుగంటి కోటికి మంత్రి ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శివనాగరాజు, కొత్తెంకోటి, ఎంపిడిఒ పి. వసంతమాధవి, తహశిల్దార్ బాలసుబ్రహ్మణ్యం, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు పంపిణీ

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో మండల జడ్పీటీసీ సభ్యులు నాగిడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. కొత్తపాలెం గ్రామానికి చెందిన నాటల ఆకాశ్ 19880, గచ్చకాయలపోర గ్రామానికి చెందిన మాదే నరసింహవర్మ 18000, మాదే కోటేశ్వరరావు 30000, బలుసుతిప్ప గ్రామానికి చెందిన పార్వతి 20000 పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దండుప్రోలు సత్యం, బొమ్మిడీ సూరిబాబు, లింగేశ్వరరావు, సంగాని సత్యం మాదే నాగరాజు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# బీదవారు చనిపోతే దహనసంస్కారంనకు సహాయంచేసిన మంత్రి కిడారి

అనంతగిరి. మండలంలోని కొత్తూరు పంచాయతీ కొత్తూరు గ్రామంలో పేదవాడైన గాలినాగస్వామి తండ్రి సింహాచలం అనారోగ్యం కారణంగా నాగస్వామి చనిపోయారు గిరిజన సంక్షేమ మరియు ఆరోగ్యశాఖామంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఈవిషయం తెలుసుకొని దహన సంస్కారాలు నిమిత్తం 5000 రుపాయలు మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కొర్ర సుసీల జిల్లా మహిళా ఉపాద్యక్షురాలు నిర్మల ద్వారా అందజేసారు

# బీచ్ రోడ్ విగ్రహం వద్ద అక్కినేని ఆరవ వర్ధంతి




విశాఖపట్నం: ప్రముఖ సినీ నటులు, దాదాఫాల్కే అవార్డు గ్రహీ త, పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగే శ్వరరావు ఆరవ వర్ధంతి సభ బీచ్ రోడ్ లోని అక్కినేని విగ్రహం వద్ద అక్కినేని కళాసాగర్ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం నిర్వ హించారు. అక్కినేని విగ్రహానికి పూల మాల లు వేసి నివాళ్ళు అర్పిం చారు. విశాఖతో అక్కి నేనికి వున్నా అనుబం ధాన్ని ఈ సంద ర్భంగా గుర్తుచేసుకొని సినీరంగంలో మహనీయుడిగా కీర్తించారు. ప్రముఖ సామాజిక వేత్త, సోషల్ మీడియా క్లబ్ స్టేట్ చైర్మన్ సన్ మూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన నటుడు అక్కినేని అని విభిన్న పాత్రలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పట్టుదల ఆయన జీవితంలో ఉన్నత స్థితికి ఎంతగానో తోడ్పాటునందించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు అక్కినేని కళాసాగర్ వ్యవస్థాపకులు కనకరాజు మాట్లాడుతూ 2014 జనవరి 22వ తేదీన దివికేగిన డాక్టర్ అక్కినేని, గతంలో విశాఖలో జరిగే అక్కినేని నాటకోత్సవాలు క్రమం తప్పకుండ హాజరై అభిమానులకు ఆనందాన్ని నింపిన మంచి నటుడు అని కొనియాడారు. జాతీయ అక్కినేని అభిమాన సంఘ ప్రతినిధి నవీన్ ప్రసాద్, ఉత్తరాంధ్ర అక్కినేని ఫ్యాన్స్ అధ్యక్షులు రమణా రెడ్డి, సిటీ వైడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి ఆర్ దాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అక్కినేనికి ఘన నివాళ్లు అర్పించారు.

# తెలుగుదేశం గెలుపే కార్యకర్తల ధ్యేయం

## ఉప ముఖ్యమంత్రి - చినరాజప్ప

పెద్దాపురం: 2019లో జరుగనున్న సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి భూత్ కమిటీ సభ్యులందరు సైనికులవలే పనిచేయ్యాలని ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి చినరాజప్ప కోరారు. పెద్దాపురం నియోజకవర్గంలో గల పనసపాడు గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన నియోజవర్గ భూత్ కమీటీ, వార్డుకమిటీ, గ్రామకమిటీ, నియోజక వర్గ కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు గుర్చి అందరికీ తెలిసేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఫిభ్రవరి 5వ తేదేనాటికి నియోజకవర్గంలో తలపెట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమపథకాలు పూర్తి చేయ్యాలని కార్యకర్తలను, భూతు కమిటీ సభ్యులను మంత్రి కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి గుడాల రమేష్, జడ్‌పిటిసి శివనాగరాజు, రంధి సత్యనారాయణ, కురుపూరిరాజు, చైర్మన్ రాజా సూరిబాబురాజు, కమ్మిల సుబ్బారావు, బొడ్డు బంగారు బాబు, అధిక సంఖ్యలో భూతులెవెల్ కమిటీ కార్యకర్తలు హాజరైనారు.

# ఫించను సవరించాలంటూ బ్యాంకు విశ్రాంతి ఉద్యోగుల ధర్నా




కాకినాడ: ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ రిటైర్స్ ఫెటరేషన్ పిలుపును అనుసరించి జిల్లాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక అపోలో హాస్పటల్ ఎదురుగా ఉన్న ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం ఎదురుగా బ్యాంక్ విశ్రాంతి ఉద్యోగులు ధర్నాకార్యక్రమాన్ని నిర్వహించి పలు నినాదాలు చేసారు. ఈ ధర్నాకు ఆంధ్రా బ్యాంకు అవార్డు సంఘ ప్రతినిధి ఆదినారాయణ మూర్తి, ఆంధ్రాబ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాసులు ధర్నాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

రాష్ట్ర ఫెడరేషన్ డిప్యూటీజనరల్ సెక్రటరీ కె.వి. రమణ మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల ఫించను మరియు ఇతర సమస్యల పరిష్కారానికి ఈ ధర్నా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకులకు చెందిన విశ్రాంతి ఉద్యోగుల భాగస్వామ్యంతో ఆందోళనాకార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. బ్యాంక్ విశ్రాంతి ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేసారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫించన్ సవరించకపోవడంవల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నామని ఆయన చెప్పారు. రిజర్వుబ్యాంక్ ఉద్యోగులతోసమానంగా కేంద్రప్రభుత్వం ఫించన్ పెంచాలని కోరారు. 2002 ముందు పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికి 100శాతం కరువు బత్యం ఇవ్వాలని అదేవిధంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంతి ఉద్యోగులకు, పదవీ విరమణ చేసిన మాసంలోని మూలవేతనంలో 50శాతం ఫించన్ మూలవేతనంగా చెల్లించాలని ఎస్.బి.ఐ. విశ్రాంతి ఉద్యోగులకు కూడా బ్యాంకింగ్ పరిశ్రమలోని ఇతర విశ్రాంతి ఉద్యోగుల మాదిరిగా ఫెంక్షన్ లెక్కించినప్పుడు ప్రొబిషన్ కాలాన్నికూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు జె. సత్యన్నారాయణ మాట్లాడుతూ 2010 ఏప్రిల్ తదుపరి సర్వీసులో చేరిన ఉద్యోగులందరికీ నిర్వహించబడిన ఫించన్ ప్రయోజన ప్రణాళిక అమలుచేయాలని, స్వచ్ఛంద ఉద్యోగం రాజీనామాచేసిన ఉద్యోగులకు ఫించన్ ప్రయోజనాలను వర్తింపచేయాలని సర్వీసులోఉన్న బ్యాంకు ఉద్యోగులతో సమానంగా విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులకు కూడా వైద్య భీమా పూర్తిగా చెల్లించాలని డిమాండ్‌చేసారు. గ్రాడ్యూటీ మరియు ఫించన్ లెక్కింపులో స్పెషల్ అలవెన్స్‌కూడా పరిగణించాలని, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ మరియు కేంద్రప్రభుత్వంతో విశ్రాంతి ఉద్యోగుల మరియు ఫించన్‌దారుల సంబంధిత సమస్యలను చెర్చించడానికి హక్కును కల్పించాల్సిందిగా కోరారు. అన్ని ప్రైవేట్ మరియు పబ్లిక్ సెక్టారు బ్యాంకుల ఫించన్‌దారుల మరియు విశ్రాంతి ఉద్యోగులందరికి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను అమలుచేయాలని డిమాండ్‌చేసారు. గ్రాడ్యూటీ 20లక్షల పెంపుదలకు కేంద్రప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల మాదిరిగా బ్యాంకు విశ్రాంతి ఉద్యోగులందరకూ వర్తింప చేయాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరాబ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, కోటెక్ మహేంద్రాబ్యాంక్, సెంట్రల్ బ్యాంక్‌తో పాటు పలు బ్యాంకులకు చెందిన విశ్రాంతి ఉద్యోగులతోపాటు జిల్లా కమిటీ కార్యదర్శి కె.వి. శర్మ, మురళి పురుషోత్తం, రామచంద్రరావు, ఎమ్. శివప్రసాద్, డి. సుబ్బారావు, అనంతేశ్వరరావు, టంకశాల సత్యన్నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభరోసా యాత్రలో పైలాది కీలకపాత్ర



పరవాడ: పరవాడ మండలములో జరిగిన ప్రజా భరోసాయాత్ర విజయవంతము అయనందుకు కీలకపాత్ర పోషించిన ఘనత పైలా శ్రీనువాసురావుదే అనిచెప్పటములో ఎటువంటి సందేహములేదు. కుల, మత, వర్గ విచక్షత లేకుండా అందరినీ ఒకే తాటిపై నడిపించిన ఘనత మాజీ పరవాడశాసన సభ్యులు పైల అప్పలనాయుడు తనయుడు రాష్ట్ర సిఇసి సభ్యులు, పంచాయితీ రాజ్ వింగ్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి మరియు పరవాడ ఎంపిటిసి సభ్యులైన పైల శ్రీనువాసురావుకే దక్కుందని ఈసందర్భంగా చెప్పవచ్చు. ఎటువంటి విబేధము లేకుండా తనదైన శైలిలో పెందుర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త చేపట్టిన ప్రజాభరోసా యాత్రసక్సస్ అయ్యింది అంటే దానికి కర్త, కర్మ, క్రియ, పైల శ్రీనువాసురావు అని చెప్పవచ్చు.

# పేద కుటుంబానికి సహాయంగా 'సుబ్బారాయుడు'

కొత్తపల్లి : 16 రోజుల క్రితం కొత్తపల్లి మండలానికి చెందిన చేనేత కార్మికుడు మొండి సుబ్బారావు ఆకస్మికంగా మృతి చెందడంతో. తల గురు పెట్టే కుమారుడు లేక ఆడపిలె. కొడుకుల తలగొరు పెట్టిన వైనం కొత్త పాల్లి మండలంలో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని పాత్రికేయులు గమనించి న్యూస్ పేపర్స్ లోను. ఎలక్ట్రానిక్ మీడియాలోనూ చూపించడంతో కొందరు పార్టీ నేతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయితే మంగళవారం పసలపూడి గ్రామానికి చెందిన చింత సుబ్బారాయుడు తన స్నేహితుడు నక్కిన వీరభద్రరావుతో కలిసి కొత్తపల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా రెండు బియ్యం బస్తాలు, 10.000 రూపాయల నగదును చింత సుబ్బారాయుడు అందజేశారు. ఆయన స్నేహితుడు నక్కిన వీరభద్రరావు కూడా 1000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా చింతా సుబ్బారాయుడు మాట్లాడుతూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ అధికారులుగాని ప్రజాప్రతి నిధులుగాని స్పందించి ఇటువంటి వారికి సొంత గృహాన్ని ఏర్పాటు చేసి వారికి ప్రతినెలా ఆర్థిక సహాయాన్ని అందజేయాలని ఆయన కోరారు .

# టిడిపితోనే మత్స్యకారుల సంక్షేమం

## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టంచేశారు. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో మత్స్యకారుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ రోజు మత్స్యకారుల కోసం ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు రూ. 5 లక్షలు ఖరాదుచేసే బోటు ఇంజిన్లు, వలలను మత్స్యకారులకు అందచేశారు. 75 శాతం సబ్సిడీతో ప్రభుత్వం మత్స్యకారులకు అంద చేసిందన్నారు. ప్రభుత్వ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీటవేసిందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా బలపడాల్సి ఉంద న్నారు. సాంకేతక పరిజ్ఞానాన్నీ వినియోగించుకొని చేపలవేట సాగించాలని సూచించారు. కార్య క్రమంలో ఎడి లక్ష్మణరావు, పిసి అప్పారావు, మున్నం బాలాజీ పాల్గొన్నారు.

# 26న ఉచిత దంత వైద్య శిబిరం : మల్లాడి రాజేంద్ర ప్రసాద్



కాకినాడ : 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ నెల26న స్థానిక ఎంఎస్ఎన్ చార్టీస్ ఆవరణలో ప్రముఖ దంత వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ మెగా వైద్య శిబిరాన్ని కాకినాడ నగరవాసులు వినియోగించుకోవాలని రాజేంద్ర ప్రసాద్ కోరారు.

# పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకే తాయిలాలు

## భాజాపా నగర అధ్యక్షుడు చిట్టీడి



కాకినాడ: గత నాలుగున్నర ఏళ్ళకాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పాలనా పరంగా వైపల్యం చెందిందని ...అవినీతిలో కూరుకు పోయిందని తన వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడానికే ఎన్నికల ముందు తెలుగుదేశం ప్రభుత్వం తాయిలాలు ప్రకటిస్తుందని భాజాపా నగర అధ్యక్షుడు చిట్టీడి శ్రీనివాస్ అభిప్రాయ పడ్డారు. అయితే తెదేపా తాయిలాలకు లొంగబోరని...తెలుగు దేశం పార్టీని రానున్న ఎన్నికల్లో ఓడించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. పట్టిసీమ నుండి పోలవరం వరకు చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులలో తెలుగుదేశం నాయకులు వేల కోట్లు కైంకర్యం చేసిందన్నారు. నీరు, చెట్టు కార్యక్రమంలో వంద కోట్లు తెదేపా అగ్ర నాయకులు దిగమింగారన్నారని ఆరోపించారు.పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, వేల కోట్లు కేంద్రంలోని భాజాపా ప్రభుత్వం మంజూరు చేస్తుంటే ఆ నిధులనుదారి మళ్ళించి దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా అవినీతి సొమ్ములో భారతీయజనతాపార్టీని ఓడించేందుకే తెదేపా నాయకుల వినియోగించారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. అయినప్పటికీ దేశంలో సగానికి పైగా రాష్ట్రంలోభారతీయ జనతాపార్టీ అధికారంలో ఉందనే విషయాన్ని ఎవరు విస్మరించలేదన్నారు. ఈ రాష్ట్రంలో పేదలకు కిలో రూపాయికి ఇస్తున్న బియ్యంలో రూ.26ల సబ్జిడిని కేంద్రప్రభుత్వం భరిస్తోందని ఇప్పటివరకుఇస్తున్న రూ.1000ల పెన్షన్‌లో రూ.800లు కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందేనన్నారు. 2022 నాటికి అందరికి ఇళ్ళు పథకం క్రింద కేంద్రంలోని భాజాపా ప్రభుత్వం కేవలం కాకినాడ నగరానికి 8600 ఇళ్ళు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1100 ఇళ్ళు మాత్రమే నిర్మించకలిగిందని ఇళ్ళు కేటాయింపులో కూడా జన్మ భూమి కమిటీలు దొరికినంత దోచుకొని తెలుగు దేశం అగ్రనాయకత్వానికి అందజేసారని చిట్టీడి తీవ్రస్థాయిలో విమర్శించారు. జన్మభూమి కమిటీలు రాజ్యాంగేతర శక్తులుగా కొనసాగుతూ స్థానిక సంస్థలని, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను నిర్వీర్యం చేస్తున్నాయని చిట్టీడితనదైన శైలిలో దుయ్యబట్టారు.

# అనామతు బడ్జెట్‌పై ఆశలొద్దు



న్యూఢిల్లీ: మరికొద్ది నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న క్రమంలో వచ్చే నెల 1న పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పై ఆశలొద్దని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలకు ముందు వస్తున్న ఈ బడ్జెట్.. మధ్యంతర లేదా ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ కావడంతో పెద్దగా ప్రకటనలేవీ ఉండకపోవచ్చని అంటున్నారు. బడ్జెట్ అమలు బాధ్యత కొత్త ప్రభుత్వానికే అప్పగించవచ్చంటున్న ఆర్థిక విశ్లేషకులు.. బడ్జెట్ లక్ష్యాలకు తగ్గుతున్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు, పడిపోతున్న టెలికం రంగ ఆదాయం, నెరవేరని ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణ, దిగజారుతున్న మరికొన్ని ప్రత్యక్ష పన్నుల ఆదాయం వంటివి ఇబ్బంది కలిగిస్తున్నాయని చెబుతున్నారు.

కేంద్ర బడ్జెట్ అంటే వ్యాపార, పారిశ్రామిక వర్గాలు ఎంతో ఆసక్తిని కనబరుస్తాయి. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కొత్త ఆర్థిక సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు అంతా క్షుణ్ణంగా గమనిస్తారు. అయితే తాను మాత్రం దీన్ని చూడనని బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ అంటున్నారు. గడిచిన 28 ఏండ్లుగా తాను ఇంతేనని, ఎన్నడూ బడ్జెట్‌ను చూసిన, విన్న దాఖలాలు లేవని సోమవారం అన్నారు. పైగా బడ్జెట్ వీక్షణను విలువైన సమయాన్ని వ ృథా చేయడంగానే ఆయన అభిప్రాయపడ్డారు. ఆ నాలుగు గంటల సమయాన్ని ఏదో ఓ ఉత్పత్తి కోసం కేటాయిస్తానని చెప్పుకొచ్చారు.

కేంద్ర వార్షిక బడ్జెట్ పత్రాల ముద్రణ ప్రారంభానికి సూచికగా ఏటా ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్వహించే హల్వా వేడుక సోమవారం ఘనంగా జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ.. మెడికల్ చెకప్‌లో భాగంగా అమెరికాలో ఉండటంతో ఈ కార్యక్రమం ఆర్థిక శాఖ సహాయ మంత్రులు శివ్ ప్రతాప్ శుక్లా, రాధాక ృష్ణన్‌ల చేతులమీదుగా మొదలైంది. ఆర్థిక కార్యదర్శి ఏఎన్ ఝా, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్, రెవిన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే, డీఐపీఏఎం కార్యదర్శి అటను చక్రబర్తి, ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్ కుమార్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ప్రముఖులందరికీ మంత్రులు హల్వాను వడ్డించగా, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని సిబ్బంది అంతా కూడా హాజరై హల్వాను ఆరగించారు. ఏటా బడ్జెట్ కసరత్తులో భాగంగా సిబ్బంది రోజుల తరబడి ఇండ్లకు కూడా వెళ్లకుండా ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యాలయాల్లోనే ఉండి పనిచేస్తారన్న విషయం తెలిసిందే. చివరకు ఫోన్లు, ఈ-మెయిల్స్ ద్వారా కూడా ఎవ్వరినీ సంప్రదించడానికి వీల్లేదు. హల్వా వేడుకతో వీరి పని ముగిసిపోగా, ముద్రణ సిబ్బంది పని మొదలవుతుంది. వారు కూడా పని ముగిసేదాకా బయటకు వెళ్లరు. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాతే వీరందరికీ విముక్తి అన్నమాట. బడ్జెట్ వివరాల్లో గోప్యత పాటించాలనే ఈ నిబంధనలు. చాలా ఉన్నతస్థాయి సీనియర్ అధికారులు మాత్రం ఇంటికి వెళ్లడానికి అనుమతి ఉంటుంది.

# మధ్య తరగతికి ఊరట?



సాధారణ ఎన్నికలకు ముందు మరో రెండు వారాల్లో ప్రవేశపెడుతున్న తాత్కాలిక బడ్జెట్‌లో మధ్యతరగతికి ఊరటనిచ్చే అనేక పన్ను ప్రతిపాదనలు ఉండవచ్చు. అయితే, ఈ బడ్జెట్ కేవలం కొన్ని మార్గదర్శకాలకే పరిమితమై, ఎన్నికల తర్వాత వచ్చే పూర్తి స్థాయి బడ్జెట్‌లో పన్ను రాయితీ ప్రతిపాదనలను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రూ. 2.5 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపును రూ. 5 లక్షల వరకు పెంచే దిశగా ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. . అయితే, ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెట్టే తాత్కాలిక బడ్జెట్‌లో సంప్రదాయం ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచే ఉద్దేశ్యాలను మాత్రమే ఆర్థిక మంత్రి ప్రస్తావించి ఎన్నికల తర్వాత తాము అధికారంలోకి వస్తే ప్రత్యక్ష పన్ను రాయితీలను అమలు చేస్తామని ప్రకటించే అవకాశం ఉంది.


ప్రస్తుతానికి మార్గదర్శకాలను మాత్రమే ప్రస్తావించిం జూలైలో ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్‌లోనే వాటిని అమలు చేస్తారా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. ప్రస్తుతం వైద్య చికిత్స కోసం అమెరికా వెళ్లిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నెలాఖరుకు తిరిగి వస్తారు. పార్లమెంట్‌లో మెజారిటీ ఉన్నందున ఆదాయపన్ను చట్టానికి సవరణ తీసుకురావడానికి అభ్యంతరాలేవీ ఉండవనీ, అయితే ఎన్నికల ముందు అలాంటి ప్రజాకర్షక నిర్ణయాలను ప్రవేశపెట్టి ప్రతిపక్షంతో విబేధాలను పెంచుకోవడానికి ప్రభుత్వం సుముఖంగా ఉంటుందా అనేదే ప్రశ్న అని ఆర్థిక శాఖ సీనియర్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. అయితే మళ్లీ అధికారంలోకి వస్తే పన్ను రాయితీలను అమలు చేస్తామన్న హామీని ఆర్థికమంత్రి ప్రకటించే అవకాశాలున్నాయని అన్నారు. పన్ను చట్టాలకు ఎలాంటి సవరణలు లేకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదాన్ని కోరవచ్చునని భావిస్తున్నారు. ఇతర మనీ బిల్లుల మాదిరిగానే ఫైనాన్స్ బిల్లును కూడా చర్చ తర్వాత లోక్‌సభ ఆమోదాన్ని పొంది ఆ తర్వాత రాజ్యసభలో చర్చ జరగవచ్చు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. సంప్రదాయం ప్రకారం తాత్కాలిక బడ్జెట్‌లో పార్ట్ బీ ఉండదు.

ఇందులో పన్ను ప్రతిపాదనలు, పన్ను చట్టాల సవరణ ఉండదు. గతంలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో పరోక్ష పన్నుల ప్రతిపాదనలు చేశారు. అయితే ప్రస్తుతం జీఎస్టీ అమలు జరుగుతున్నందున కేవలం కస్టమ్స్ సుంకాలకు మాత్రమే సవరణలు చేయగలరు. నిజానికి చట్ట ప్రకారంగా చూస్తే ప్రత్యక్ష పన్నులకు తాత్కాలిక బడ్జెట్‌లో సవరణలు చేయరాదన్న నిబంధన ఏదీ లేదు. అరుణ్ జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో కంప్లయెన్స్ పెరిగిన నేపథ్యంలో మధ్యతరగతి, వేతన జీవులకు ప్రభుత్వం క ృతజతలు తెలుపుతుంది. ప్రభుత్వం వారి ఆకాంక్షలకు అనుగుణంగా వచ్చే జూలైలో ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్‌లో అవసరమైన మార్పులను ప్రభుత్వం తీసుకువస్తుంది అని ప్రకటించే అవకాశాలున్నాయని ఓ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు.

గత వారం ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన టెలికాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తూ, ప్రస్తుతం అమల్లో ఉన్న సంప్రదాయాల ప్రకారం ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్‌ను దేశ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలను ద ృష్టిలో ఉంచుకుని ప్రవేశపెడుతుందని వ్యాఖ్యానించారు. సంప్రదాయాలను పక్కన పెట్టకూడదని ఎక్కడా లేదు కానీ కొన్ని సవాళ్లను ఎదుర్కొవడానికి సమయం లేదని ఆయన అన్నారు.

ఈ వ్యాఖ్యల నేపథ్యంలో మధ్య తరగతి, వేతన జీవులకు ఊరట నిచ్చే అనేక ప్రతిపాదను తాత్కాలిక బడ్జెట్‌లోనే ప్రవేశపెడతారని భావిస్తున్నారు.

# మనోడు సృష్టించిన దునియా స్టార్



సృజనాత్మకత అంటే.. ఓ కొత్తదనాన్ని కోరుకోవడం.. ఓ నవీన అంశానికి జీవం పోయడం.. ఓ నూతన విషయాన్నివిష్కరించడం. మరి ఇక్కడ స ృజనాత్మకత అంశం ఏమిటి అంటే..? ఒక సామాజిక మాధ్యమాన్ని స ృష్టించడం.. దాని పేరు దునియా స్టార్ మన తెలంగాణ యువకుడు స ృష్టించిన సరికొత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇది.

ప్రపంచవ్యాప్తంగా అత్యంతవేగంగా విస్తరిస్తున్న టెక్నాలజీలో చాలా అంశాలు సామాజిక మాధ్యమాల ద్వారా బయటికి వస్తున్నాయి. ఇంటర్నెట్ ప్రపంచంలో వివిధ దేశాలకు సంబంధించిన చాలా యాప్‌లు, సైట్‌లు ఉన్నాయి. మన దేశానికి, మన రాష్ట్రానికి, మన ప్రాంతానికి చెందినది, సంబంధించినది ఏదీ లేదు. మన అనేది కూడా ఒకటి ఉండాలన్న ఆలోచనతో దునియా స్టార్‌ను స ృష్టించాడు సతీష్. దీంతో ఇంటర్నెట్ ప్రపంచంలో ప్రత్యేకతలు చాటుకున్నాడు. ఉన్నత చదువు చదివి దానికి తగ్గ ఉద్యోగం రాక ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఏదైతేనేం చేయాలన్న తపన ఉండడంతో ఉద్యోగం చేసుకుంటూనే వినూత్నంగా ఆలోచించి దొరికిన కొద్ది సమయంలో అధ్యయనం చేయడం ప్రారంభించాడు. అలా పుట్టుకొచ్చిందే కొత్త సోషల్ నెట్‌వర్కింగ్ సైట్.. దునియా స్టార్.

మనకు తెలిసిన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్.. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్.. ఇవే. మనకు తెలియని సైట్లు ఇంకా చాలా ఉన్నాయి. కొన్ని వందల యాప్స్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయి. సోషల్‌మీడియాలో నెట్‌వర్కింగ్ సైట్ ప్రారంభించాలన్న ఆలోచన, అది అన్నింటికన్నా వేగంగా భిన్నంగా ఉండాలని ఆలోచించాడు సతీష్. ఉద్యమం జరుగాలన్నా, ప్రభావితం చేయాలన్నా సోషల్‌మీడియా ఇప్పుడు కీలకంగా పనిచేస్తున్నది. ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న అంశాల్లో సోషల్‌మీడియా ముఖ్య వరుసలో నిలుస్తున్నది. కొన్ని దేశాల్లో విప్లవాలకు దారి తీస్తే.. కొన్ని ప్రాంతాల్లో సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చడానికి, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలువడానికి, క్షణాల్లో సమాచారం తెలుసుకోవడానికి సామాజిక మాధ్యమాలు ఎంతగానో పనిచేస్తున్నాయి. అలాంటి సామాజిక మాధ్యమాన్ని తయారు చేశాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన సతీష్. అతడు రూపొందించిన యాప్ పేరే దునియా స్టార్.

కొత్త ఆవిష్కరణకు బీజం పోసి సామాజిక మాధ్యమాన్ని తయారు చేశాడు సతీష్. ఫేస్‌బుక్‌లాంటి ఒక సైట్‌ని రూపొందించి దానికి దునియా స్టార్ అని పేరు పెట్టాడు. ఇప్పుడిది ముంబై, బెంగళూరులోని పారిశ్రామికవేత్తలను ఆకర్షించింది. అయితే సతీష్ ఇది రూపొందించడానికి చాలా కష్టపడ్డాడు. అతను చదివింది ఎంటెక్, ఎల్‌ఐసీలో అడ్వయిజర్ చైర్మన్ క్లబ్ మెంబర్‌గా పనిచేస్తున్నాడు. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన సతీష్ దునియా స్టార్‌ని మల్టీ నేషనల్ కంపెనీగా తీర్చదిద్దాలనుకుంటున్నాడు. సొంతంగా ఐటీ సంస్థను స్థాపించాలన్న లక్ష్యంతో, ఆశయంతో ముందుకెళు తున్నాడు. ప్రారంభించిన కొత్తలో దూరప్రాంతాల్లోని స్నేహితులను, బంధువులను, పరిచయస్తులను కలుపడానికి ఉపయోగపడ్డ సోషల్‌మీడియా ఇప్పుడు వ్యాపారాలు, వ ృత్తులు, మార్కెటింగ్ వంటి పనులు చేసుకోవడానికి సహకరిస్తున్నాయి. ఇలాంటి అనేక అంశాలను ద ృష్టిలో ఉంచుకొని దునియా స్టార్‌ని తయారు చేశాడు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 వేల మందికి పైగా వినియోగదారులున్నాయి.


వీరి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. దునియా స్టార్ వాడే వారిలో ఎక్కువమంది వ ృత్తివిద్యా కోర్సులు అభ్యసిస్తున్న వాళ్లే ఉన్నారు. అమెరికా వంటి దేశాల్లో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దీన్ని వాడుతుండడం విశేషం.

ఫేస్‌బుక్‌లో లేని ప్రత్యేక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఆన్‌లైన్ స్టడీ మెటీరియల్ కోసం నిరంతరం సైట్లను వెతికి, వాటిని స్నేహితులకు షేర్ చేయడానికి వీలుగా వర్డ్, పీడీఎఫ్‌ల వంటి అన్ని ఫార్మాట్ ఫైల్స్ ఇందులో పంపవచ్చు.

డెస్క్‌టాప్, ఆండ్రాయిడ్ వెర్షన్‌లలో ఇది అందుబాటులో ఉన్నది. వినియోగదారుల డాటాను సమర్థవంతంగా పరిరక్షించేందుకు పటిష్టమైన సెక్యూరిటీ ఫీచర్లు ఇందులో ఉన్నాయి. యువతకు ఉపయోగపడే చాలా ఫీచర్లు దొరుకుతాయి.

ఫోరం, మ్యూజిక్, బ్లాగ్ వీడియోస్, గ్రూప్స్, పేజీలు, మెసెంజర్ వంటివి కూడా ఇందులో పొందుపరిచాడు. దునియా స్టార్ సైట్‌లో మార్కెట్ ప్లేస్ ద్వారా వస్తువుల అమ్మకాలు, కొనుగోలు కూడా చేయవచ్చు. ఈ ఫీచర్లు ఒక క్లాసిఫైడ్ సెక్షన్‌గా ఉపయోగపడుతాయి. ఇలాంటి సెక్షన్లు కొన్ని వందలున్నాయి.

# సెగలు రేపుతున్న హన్సిక



యాపిల్ బ్యూటీ హన్సికకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కెరీర్ ఆరంభంలోనే అందాల రబోతతో యువతకు పిచ్చేక్కించింది. సౌత్ లో హన్సిక క్రేజీ హీరోయిన్. కానీ ఇటీవల సరైన విజయాలు లేక పెద్దగా అవకాశాలు రావడం లేదు. కానీ తమిళంలో మాత్రం వరుస చిత్రాలతో రాణిస్తోంది. ఇదిలా ఉండగా హన్సిక ప్రస్తుతం విదేశాల్లో వెకేషన్ లో ఉంది. తాజాగా హన్సిక బికినీ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హన్సిక ఘాటు అందాలతో రెచ్చిపోతున్న ఈ ఫోటోలు ఆమె మొబైల్ నుంచి లీక్ అయ్యాయా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. హన్సిక బికినిలో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో భీభత్సం స ృష్టిస్తున్నాయి. నెటిజన్లు ఈ ఫోటోలని తెగ వైరల్ చేస్తున్నారు. టూ పీస్ బికినీ, జిమ్ డ్రెస్, మొబైల్ ఫోన్ పట్టుకుని హన్సిక కనిపిస్తోంది. ఎక్స్ ఫోజింగ్ మరింత ఘాటుగా ఉండేలా హన్సిక సెల్ఫీలు ఫోటోలు కూడా ఉన్నాయి. హద్దులు దాటేలా అందాల ప్రదర్శన చేస్తూ హన్సిక ఈ ఫోటోలని బయటకు ఎందుకు వదిలింది అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మియామీలో సందడి హన్సిక మియామి వెకేషన్ లో సందడి చేస్తోంది. టూ పీస్ పిబికినీలో హన్సిక ఫోటో షూట్ ని తలపించేలా ఘాటుగా ఫోజులు ఇచ్చింది. కానీ కొన్ని సెల్ఫీలు మాత్రం హన్సిక ప్రైవేట్ గా తీసుకున్నట్లు తెల్సుతోంది. ఆ ఫోటోలు హన్సిక మొబైల్ నుంచి లీక్ అయ్యాయా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ ఫోటోలని హన్సికే విడుదల చేసిందా లేక ఆమె మొబైల్ హ్యాక్ అయ్యిందా అనే విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది.


# చిత్రభాను

## రజనీ పోలీస్ పవర్?



ఇటీవలే పేట సినిమాతో చక్కటి విజయాన్ని అందుకున్నారు సూపర్‌స్టార్ రజనీకాంత్. ఆయన తదుపరి చిత్రానికి మురుగదాస్ దర్శకత్వం వహించబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. ఈ సినిమా కథాంశానికి సంబంధించిన అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. రాజకీయ అరంగేట్రానికి రజనీకాంత్ సిద్ధమవుతున్నారనే ఊహాగానాల నేపథ్యంలో..మురుగదాస్ తీయబోయే సినిమా రాజకీయ ఇతివ ృత్తంతో ఉంటుందని, రజనీకాంత్ ముఖ్యమంత్రి పాత్రలో కనిపిస్తారని వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో రజనీకాంత్ శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రను పోషించబోతున్నట్లు తెలిసింది. గతంలో రజనీకాంత్ పోలీస్ పాత్రల్లో నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాల్ని సాధించాయి. దీంతో ఈ చిత్రానికి సంబంధించిన వార్తలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ చిత్రంలో కీర్తి సురేష్ కథానాయికగా నటించనున్నట్లు సమాచారం.

## పబ్లిక్‌లోనే అసభ్యంగా ప్రవర్తించాడు: కంగన



పబ్లిక్‌లోనే ఓ వ్యక్తి తనను గిల్లి అసభ్యకరంగా ప్రవర్తించాడని అంటున్నారు బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్. 'మీటూ' విషయమై గట్టిగా పోరాడేందుకు కంగన ఎప్పుడూ ముందుంటారు. గతంలోనూ బాలీవుడ్ నటుడు హ ృతిక్ రోషన్, నిర్మాత వికాస్ బెహెల్ తన పట్ల ప్రవర్తించిన తీరును మీడియా ముందు బయటపెట్టారు. తాజాగా 'మణికర్ణిక' చిత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా తన పట్ల జరిగిన మరో అసభ్యకర ఘటన గురించి వెల్లడించారు.

'మీటూ ప్రభావం చిత్ర పరిశ్రమలో బాగా ఉంది. నటీమణులతో పిచ్చివేషాలు వేసే వారు ఇప్పుడు అలా ప్రవర్తించడానికి ఆలోచిస్తున్నారు. ఆడపిల్లలు భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. వారి భద్రతకు వారే బాధ్యులు. ఓసారి ఓ కార్యక్రమానికి హాజరైనప్పుడు అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి నన్ను గిల్లాడు. అతను నా వెనకే నిలబడి ఉన్నాడు. 'ఇప్పుడేం చేయగలవ్' అన్నట్టుగా అతను చూసిన చూపు నాకెంతో చిరాకు కలిగించింది. ఆడపిల్లలు రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని గతంలో రాణీ ముఖర్జీ అన్నారు. ఆమె చెప్పింది ముమ్మాటికీ నిజమే. కానీ అలా మాట్లాడినందుకు ఆమెపై కామెంట్లు చేయడం బాధాకరం' అని వెల్లడించారు కంగన.

## బ్యాక్ ఆన్ సెట్స్..



బాహుబలి అద్వితీయ విజయం తర్వాత ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. ఎన్టీఆర్, రామ్‌చరణ్ కథానాయకులుగా దాదాపు రెండు వందల కోట్ల వ్యయంతో ఈ చిత్రం రూపొందుతున్నది. సోమవారం నుంచి ఈ చిత్ర సెకండ్ షెడ్యూల్ ప్రారంభమైనట్లు చిత్రబ ృందం ప్రకటించింది. బ్యాక్ ఆన్ సెట్స్ అంటూ క్లాప్‌బోర్డ్ ఫొటోను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ షెడ్యూల్‌లో హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేకమైన సెట్‌లో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లపై దర్శకుడు రాజమౌళి కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. అలెక్సా ఎల్‌ఎఫ్ కెమెరా అర్రి సిగ్నేచర్ ప్రైమ్ లెన్స్ సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కిస్తున్న తొలి ఇండియన్ సినిమాల్లో ఆర్‌ఆర్‌ఆర్ ఒకటని సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ పేర్కొన్నారు. సహజత్వంతో కూడిన సన్నివేశాలతో కొత్త సినిమాటిక్ అనుభూతిని ఈ కెమెరా అందిస్తుంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఘనంగా అమర్నాథ్ జన్మదిన వేడుకలు

## పట్టణంలో బారీ బ్యాక్ ర్యాలీ
## పలు సేవా కార్యక్రమాలు



అనకాపల్లి: వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు మంగళవారం అనకాపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి. . రింగురోడ్డులో గల పార్టీ కార్యాలయంలో వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరైన అమర్ ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. తదుపరి కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తదనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు విచ్చేసి అమర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా అమర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైసీపీ నాయకులు పలక రవి, భీశెట్టి జగన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, కొణతాల మురళీకృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, సూరిశెట్టీ రమణ అప్పారావు, గొర్లి సూరిబాబు, గైపూరి రాజు, జాజుల రమేష్ , పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయవాడ అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో తిత్లీ తుపాను కారణంగా నష్టపోయిన కొంతమంది బాధితులుకు ఇంకా నష్టపరిహారం అందకపోవడంతో పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామ్ సుందర శివాజీ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన సీఎం వెంటనే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## వైఎస్ జగన్
# తొలి విజయం అదే
## చంద్రబాబుపై బొత్స ఆగ్రహం




హైదరాబాద్ : టీడీపీ పగలు కాంగ్రెస్‌తో.. రాత్రి బీజేపీతో చేతులు కలుపుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం సన్నగిల్లిందని విమర్శించారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దానిలో 5 శాతం వాటా కాపులకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో టీడీపీ ఖాళీ అవడం ఖాయమని, ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీ నేతలు ఇకనైనా మోసాలు, మాయలు కట్టిపెట్టాలని.. ప్రజలను గందరగోళానికి గురిచేయడం ఆపాలని హితవు పలికారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు
# బాసటగా ఉంటా
## వైఎస్సార్సీపీ సమన్వయకర్త కె.కె.రాజు




విశాఖపట్నం: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చెయ్యటంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మీ అందరికీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ సమావేశం సీతమ్మధారలో గల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎన్.కృష్ణం రాజు, అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ విశాఖ ఉత్తర నియోజకవర్గం అధ్యక్షుడు పామోటి బాబ్జీ, కిరణ్ రాజు, బొడ్డేటి అనురాధ, ఆళ్ళ శివ గణేష్, రాయుడు శ్రీను, రేయి వెంకట రమణ, బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, బి. రాధ, యస్. పద్మా రెడ్డి, పి.వాసు, దుప్పలపూడి శ్రీనివాస్, పైడి.రమణ, బొడ్డేటి. నాగు, కె.పి. రత్నాకర్, షేఖ్. జుబేర్, పైడి ప్రతాప్, ఎన్. రవి కుమార్, జి.వి. రమణా రెడ్డి, షేఖ్ బాబ్జీ, జి. ఉగాది, జి.జ్యోతి, కె. చిన్నా, బి. గోవింద్, యస్. రాంబాబు, జి. కృపా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సిబ్బందితో వెళ్తున్న నౌకల్లో అగ్నిప్రమాదం
## 11 మంది మృతి



మాస్కో: భారత్, టర్కిష్, లిబయాన్ సిబ్బందితో వెళ్తున్న రెండు నౌకలు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. రష్యా నుంచి క్రిమియా ద్వీపకల్పాన్ని వేరు చేసే కెర్చ్ జలసంధి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ రెండు నౌకలలోని సిబ్బందిలో దాదాపు 11 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మీడియా వర్గాలు వెల్లడించాయి. రెండు నౌకలు టాంజానియా జెండాలతో ఉన్నాయని తెలిపాయి. అందులో ఒక నౌక సహజవాయువును మోసుకువెళ్తుండగా, మరొకటి ట్యాంకర్ నౌక.

రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఒక నౌక నుంచి మరో నౌకలోకి ఇంధనం మార్చుతుండగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన క్యాండీ అనే నౌకలో 17 మంది సిబ్బంది ఉన్నారు. అందులో 9మంది టర్కీ పౌరులు కాగా, ఎనిమిది మంది భారతీయులు. మరో నౌక మేస్ట్రోలో 15 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఏడుగురు టర్కీ పౌరులు, ఏడుగురు భారతీయులు, లిబియాకు చెందిన ఒకరు ఉన్నట్లు తీర ప్రాంత రక్షకదళ అధికారులు వెల్లడించారు.

ఒక నౌకలో పేలుడు సంభవించి మంటలు మరో నౌకకు విస్తరించాయని, సహాయక చర్యల కోసం సిబ్బంది వెళ్తున్నారని రష్యా తీరప్రాంత రక్షకదళ ఏజెన్సీ అధికార ప్రతినిధి తెలిపారు. ప్రమాదం జరగడంతో రెండు నౌకల్లోని 32 మంది సముద్రంలోకి దూకారని, వారిలో ఇప్పటి వరకూ పన్నెండు మందిని సహాయక సిబ్బంది రక్షించి తీరానికి తీసుకొచ్చారని వెల్లడించారు.

# గిరిజన యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
## -గవర్నర్ వాజ్పాయ్ వాళ!



న్యూఢిల్లీ : భారత ప్రభుత్వంలోని హోం మంత్రిత్వ శాఖ మరియు యువజన క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా యూత్ ఎక్ఛేంజ్ కార్యక్రమం లో భాగంగా కర్ణాటక నందు నెహ్రూ యువ కేంద్ర నేషనల్ వైస్ చైర్మన్ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ తరపున ముఖ్య అతితిగా ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఛత్తీస్ ఘడ్ జార్ఖండ్ రాష్ట్రాలకు సంబంధించిన మావొయిస్టు ప్రభావిత కుటుంబాల పిల్లను దత్తతకు తీసుకుని ఈశాన్య రాష్ట్రాలకు సంబదించిన మరికొందరితో కలసి ఎంపిక చేయబడిన రెండు వందల మంది యువతీ యువకులను దేశ పర్యటనలో భాగంగా కర్ణాటక లో పర్యటించి గిరిజన యువతీ యువకులను జనజీవన స్రవంతి మరియు అభివృద్ధి కార్యకమాలలో భాగస్వామ్యం చేయడం గొప్పవిషయమని తెలిపారు .భారత ప్రభుత్వం వివిధ మంత్రుత్వశాఖలు ఇలాంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు చేయడాన్ని కర్ణాటక గవర్నరు వాజ్పాయివాళ అభినందించారు.

# కోహ్లా.. ఒకేఒక్కడు
## ఐసీసీ అవార్డులను క్లీన్ స్వీప్ చేసిన విరాట్



దిల్లీ: భారత్ కెప్టెన్ విరాట్ కోహ్లా చరిత్ర సృష్టించాడు. ఐసీసీ అవార్డులను క్లీన్‌స్వీప్ చేశాడు. ఐసీసీ ప్రకటించిన సర్ గార్‌ఫీల్డ్ సోబెర్స్ ట్రోఫీ ఫర్ ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్.. ఈ మూడు అవార్డులను గెలుచుకున్న తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ సెంచరీల వీరుడు 2018లో 13 టెస్టు మ్యాచుల్లో.. 55.08 సగటుతో 1322 పరుగులు చేశాడు. వాటిలో ఐదు శతకాలున్నాయి. 14 వన్డే మ్యాచుల్లో.. 133.55 సగటుతో 1202 పరుగులు సాధించి అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లా వరుసగా రెండో ఏడాది వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌లను గెల్చుకోగా, మొదటి సారి టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు.

2018లో కెప్టెన్‌గా, బ్యాట్స్‌మన్‌గా విరాట్ చూపిన అద్భుత ప్రదర్శనకు గాను ఐసీసీ టెస్టు, వన్డే జట్టులకు కెప్టెన్‌గా అతని పేరును ప్రకటించాం అని ఐసీసీ ఒక ప్రకటనలో వెల్లడించింది. పరుగుల పరంగానే కాకుండా 2018లో టీమిండియాను విజయపథంలో నడిపిన తీరుకూ రివార్డు దక్కింది. 71 ఏళ్లలో ఆస్ట్రేలియా గడ్డ మీద టెస్టు సిరీస్‌ను గెలుచుకోవడంతో పాటు, వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో గెలిచి టీమిండియా చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

# జంతర్ మంతర్ వద్ద 42 వ రోజు సీతారాం దీక్షలు



అనకాపల్లి: అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం రైతులకు న్యాయం చేయాలనే డిమాండ్ తో జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన దీక్షలు దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం నాటికి 42 వ రోజుకు చేరుకున్నాయి. వాతావరణ పరిస్థితుల అనుకూలంగా లేకపోయినా రైతులు ఎంత మాత్రం వెనకడుగు వేయకుండా దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ప్రజలను దోచుకుతినడంలో ఆరితేరిన అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు పై సీబీఐ కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అలాగే టి. వెంకుపాలెం రైతుల ఇబ్బందులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ద ృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం అర్థిస్తామన్నారు. రైతులకు పరిహారం ఇవ్వకుండా భూసేకరణ జరిగితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పరిహారం విషయంలో ఎమ్మెల్యే పీలా నకిలీ లబ్ధిదారుల పేర్లను నమోదు చేసి సుమారు రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి ప్రయత్నం చేస్తే దాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ద ృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. అందుకే రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం సాయం తీసుకుని టి. వెంకుపాలెం రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, కాండ్రేగుల సునీల్, రాజనాల శ్రీకాంత్, రైతులు కుండల లోవరాజు, పాము అప్పారావు, ఉరుకూటి తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

**సీతారాంను అరెస్టు చేసిన ఢిల్లీ పోలీసులు**

దేశ రాజధాని ఢిల్లీలో టి. వెంకుపాలెం గ్రామ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా దీక్ష చేస్తున్న జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాంను ఢిల్లీ పోలీసులు మంగళవారం మధ్యాహ్నం అరెస్టు చేశారు. పోలీసు వాహనంలో సీతారాంతో పాటు




రైతులను సమీప పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాలని కోరుతూ తాము తాము ఎక్కడ ఆందోళన చేసినా ప్రభుత్వాలు పోలీసుల సాయంతో అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి నియోజకవర్గం సంపతిపురంలో జన్మభూమి కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేస్తే అప్పుడు కూడా ఇదే విధంగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనా ఈ విషయాన్ని ప్రధాని, రాష్ట్రపతి ద ృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే పీలా గోవిందు అక్రమాలపై సీబీఐ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు.

# మన్యంలో చలి పులి



అరకులోయ: మన్యంలో గత వారం నుండి చలి అధికంగా పెరగడం వలన ఉదయం 10,11 గంటలు అయినా స్థానికులు బయటకు రాలేని పరిస్థితి.
చలి తీవ్రత ఉండడంతో ఇళ్లకే పరిమితం అయిన గిరిజనులు. ఈ చలికి భయపడుతు వ్యవసాయదారులు, వ్యాపారస్తులు కూడా తమ తమ పనులు కోసం వెనకడుగు వేస్తున్నారు.
చలి తీవ్రతతో పర్యాటకులు కుడా తగ్గుముఖం పట్టారు.
బడి పిల్లలు అయితే ఈ చలికి బడికి వెళ్ళటానికి కుడా భయపడుతున్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com